# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 15 సంచిక : 15 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 17-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

- ప్రత్యేక విమానంలో హకీంపేటకు చేరుకున్న ద్రౌపది
- స్వాగతం పలికిన గవర్నర్, మంత్రులు
- ఈ నెల 22 వరకు హైదరాబాద్‌లో ఉండనున్న రాష్ట్రపతి




2

## అదే మన టార్గెట్

2

- కలెక్టర్లకు రోడ్ మ్యాప్ ఇచ్చిన చంద్రబాబు
- రాష్ట్రానికి 17.11 శాతం వృద్ధి లక్ష్యంగా నిర్దేశించిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ విధానాలతో ఏపీ దక్షిణాదిలో చివరి స్థానానికి చేరిందని ఆవేదన
- వ్యవసాయం, ఉద్యాన రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచన
- 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- పెట్టుబడుల ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చేలా పనిచేయాలన్న మంత్రి లోకేశ్



## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్
- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం
- 'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత



**అమరావతి**

కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు

మిగతా 2లో





## మూడు దేశాల పర్యటన...

# ఒమన్ చేరుకున్న ప్రధాని మోదీ

- మస్కట్ విమానాశ్రయంలో ప్రధానికి సైనిక వందనంతో స్వాగతం
- ఒమన్ సుల్తాన్‌తో వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాలపై చర్చలు
- భారత్-ఒమన్ దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తి
- ఇథియోపియా పర్యటన ముగించుకుని ఒమన్‌కు వచ్చిన ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో చివరి అంకానికి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా బుధవారం ఆయన ఒమన్ రాజధాని మస్కట్‌లో అడుగుపెట్టారు. మస్కట్ విమానాశ్రయంలో ఒమన్ ఉప ప్రధాని (రక్షణ వ్యవహారాలు) సయ్యద్ షిహాబ్ బిన్ తారిఖ్ అల్ సయిూద్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీకి సైనిక వందనంతో గౌరవ స్వాగతం లభించింది.భారత్, ఒమన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో ఈ పర్యటన సాగుతోంది. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. పర్యటనలో భాగంగా ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిఖ్‌తో ప్రధాని మోదీ విస్తృత స్థాయి చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, రక్షణ, భద్రత, సాంకేతికత వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సమీక్షించనున్నారు.2018 తర్వాత ప్రధాని మోదీ ఒమన్‌లో పర్యటించడం ఇది రెండోసారి. గతేడాది డిసెంబర్‌లో ఒమన్ సుల్తాన్ భారత్‌లో పర్యటించారు. శతాబ్దాల నాటి సముద్ర వాణిజ్యం, ప్రజల మధ్య సంబంధాలతో ఇరు దేశాల బంధం బలపడిందని విదేశాంగ శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్ ఛటర్జీ తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఇరు దేశాల వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే, ఒమన్‌లో స్థిరపడిన భారత ప్రవాస సంఘంతో కూడా భేటీ కానున్నారు.ఒమన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఇథియోపియాలో రెండు రోజుల పాటు పర్యటించారు. ఇథియోపియా ప్రధాని అబే అహ్మద్ అలీ.. స్వయంగా కారు నడుపుతూ మోదీని విమానాశ్రయానికి తీసుకెళ్లి వీడ్కోలు పలకడం విశేషం. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను కూడా మోదీ అందుకున్నారు.

## న్యాయమే గెలిచింది

- "సత్యమేవ జయతే" మా నినాదం
- తప్పుడు కేసులతో మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని సర్కారు యత్నాలు
- నేషనల్ హెరాల్డ్ కేసు అలాంటిదే

: నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసుపై ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించడాన్ని కాంగ్రెస్ స్వాగతించింది. న్యాయమే గెలిచిందంటూ ఆ పార్టీ..

మిగతా2లో...



## పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ..

### టీడీపీలో చేరిన అనుచరుడు



- వందలాది కార్యకర్తలతో టీడీపీలో చేరిన చంద్రశేఖర్ రెడ్డి
- బీటెక్ రవి సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ శ్రేణులు
- ఆందోళనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు

## 'రామగుండం' యూరియాలో 70% వాటా తెలంగాణకే

2

- కేంద్రానికి తెలంగాణ లేఖ
- సంక్రాంతికి బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్
- మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబుల వినతి







## తెలంగాణలో 42 రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ

- కొమురెల్లి మల్లన్న స్టేషన్ పూర్తయింది
- గుట్ట ఎమ్.ఎమ్. టీ.ఎస్ పై రైల్వే మంత్రి కి విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2

## గాంధీజీని మళ్ళీ.. చంపేస్తారా?

- 1948 లో చంపేశారు
- ఉపాధి హామీలో పేరు తీసేసి మళ్ళీ హత్య చేశారు
- చిదంబరం

2



# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు.

ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు.

మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు.

పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' (%=+ూా%)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

హైదరాబాద్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది కోసం బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు వచ్చిన ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనంగా స్వాగతం పలికారు. మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఇక్కడి నుండి ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు. ప్రతి ఏటా దక్షిణాది విడిదిలో భాగంగా హైదరాబాద్‌లో బస చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొని ప్రసంగించనున్నారు.

దేశ ప్రథమ పౌరురాలి రాకతో హైదరాబాద్ నగరంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ రావడం ఇది మూడోసారి. డిసెంబర్ 17 నుండి 22 వరకు ఆమె ఇక్కడే బస చేసి అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు.

## న్యాయమే గెలిచింది

(మొదటి పేజీ తరువాయి)

జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.

బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదు. అందుకే ఈ కేసు దాఖలు చేశారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను స్వాతంత్ర్య సమరయోధులు 1938లో స్థాపించారు. సీబీఐ, ఈడీలను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని ఈ వ్యక్తులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ కేసులో ఎలాంటి బలం లేదు' అని ఖర్గే అన్నారు. ఆ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసు కేంద్ర సంస్థల దుర్వినియోగానికి నిదర్శనం అని ఆరోపించారు. కక్ష సాధింపు రాజకీయాలను బట్టబయలు చేస్తామని ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ అన్నారు.

## రైల్వేల్లో అదనపు లగేజీ ఎక్స్‌ట్రా ఇక ఛార్జి

విమానాశ్రయాల్లో మాత్రమే ప్రయాణికుల తీసుకెళ్ల లగేజీ పరిమితి కచ్చితమైన ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇక నుంచి రైల్వేల్లో కూడా దీనిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. విమానాల్లో దేశీయ ప్రయాణికులు 15 కిలోలు, అంతర్జాతీయ ప్రయాణికులు 23 కిలోల వరకూ మాత్రమే తమ వెంట తీసుకెళ్లొచ్చు. అంతకు మించితే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఇకపై రైళ్లలో కూడా ఇదే తరహా నిబంధనలు అమలు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో ఉత్తర మధ్య రైల్వే జోన్ పరిధిలోని స్టేషన్లలో ఈ విధానం తొలిసారి అమల్లోకి తీసుకురానున్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా గుర్తింపు పొందిన భారతీయ రైల్వేలు దేశంలో రోజూ కోట్లాది మందిని తమ గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ క్రమంలో రైల్వే ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌పోర్టుల్లో మాదిరిగా రైల్వే స్టేషన్లలోనూ ఇకపై లగేజీని తూకం వేయనున్నారు. ప్రయాణికులు తమ పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే విమానాల్లో మాదిరిగానే అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు. ఈ విధానం నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ ప్రయాగ్‌రాజ్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన స్టేషన్లలో ప్రారంభించనున్నారు. ప్రయాగ్ రాజ్ జంక్షన్, ప్రయాగ్‌రాజ్ చెయోకి, సుబేదార్‌గంజ్, కాన్పూర్ సెంట్రల్, మీర్జాపూర్, తుండ్లా, అలీగఢ్ జంక్షన్, గోవింద్‌పురి, ఎటావా స్టేషన్లలో ప్రయాణికుల లగేజీ తూకం విధానం అమల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ఎలక్ట్రానిక్ లగేజ్ మెషీన్‌లను ఏర్పాటుచేయనున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. ప్లాట్‌ఫామ్‌పైకి రావడానికి ముందే ప్రయాణికుల బ్యాగుల బరువును తూకం వేసి.. పరిమితికి మించి ఉంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తారు.

**బరువు మాత్రమే కాదు.. బ్యాగు పరిమాణం కూడా!**

బరువు మాత్రమే కాకుండా బ్యాగుల పరిమాణాన్ని కూడా తనిఖీ చేస్తామని రైల్వే స్పష్టం చేసింది. బ్యాగు చాలా పెద్దదిగా ఉండి, కోచ్ లోపల అదనపు స్థలాన్ని ఆక్రమించినట్లయితే, ప్రయాణీకుడు జరిమానాను ఎదుర్కోవలసి ఉంటుంది. బరువు పరిమితికి లోబడి ఉన్నప్పటికీ బ్యాగు పరిణామం ఎక్కువ ఉంటే ఇబ్బంది తప్పదు. వాస్తవానికి రైళ్లలో ప్రయాణించే వారికి లగేజీ పరిమితులు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ పకడ్బందీగా అమలు చేయడం లేదు.

**లగేజీ పరిమితి**

ఫస్ట్ క్లాస్ ఏసీ: 70 కిలోలు వరకూ (ఒక్కొక్కరికి),
సెకెండ్ ఏసీ: 50 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
థర్డ్ ఏసీ: 40 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
స్లీపర్ క్లాస్: 40 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
జనరల్ లేదా సెకెండర్ సిట్టింగ్: 35 కిలోలు (ఒక్కొక్కరికి)
లగేజీ బుకింగ్

అయితే, ప్రయాణీకులు బుకింగ్ లేకుండా 10 కిలోల వరకు తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. కానీ అంతకంటే ఎక్కువగా ఉంటే, వారు దానిని స్టేషన్ కౌంటర్‌లో 'లగేజీ'గా బుక్ చేసుకోవాలి. ఒకవేళ ప్రయాణికుడు బుకింగ్ పరిమితి కంటే లగేజీ ఎక్కువ తీసుకున్నట్టు గుర్తిస్తే జరిమానా వసూలు చేస్తారు. ఇది లగేజీ ఛార్జీల కంటే ఒకటిన్నర రెట్లు అధనంగా ఉంటుంది. కాబట్టి బుకింగ్ చేసుకోకుండా పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే జేబుకు చిల్లుపడటం ఖాయం.

**ఈ రూల్స్ ఎందుకు?**

రైల్వే అధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రయాణీకుల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించడానికి ఈ విధానం రూపొందించారు. చాలా మంది అధిక సామాను తీసుకురాడంతో ఇతరులకు అసౌకర్యం కలుగుతుంది. భద్రతకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది. రైల్వేలు లగేజీ నియంత్రణను అమలు చేయడం ద్వారా రద్దీని ముఖ్యంగా పండుగలు, వేసవి సెలవుల్లో మెరుగ్గా నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## 'రామగుండం' యూరియాలో 70% వాటా తెలంగాణకే



హైదరాబాద్: రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అవుతున్న యూరియాలో 70% తెలంగాణకే కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ, పరిశ్రమల శాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు లేఖ రాయాలని పరిశ్రమలశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్ఎఫ్‌సీఎల్‌పైన, బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌పైన మంగళవారం సచివాలయంలో మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి అవుతున్న యూరియాలో 50 శాతమే తెలంగాణకు కేటాయిస్తున్నారు. మరో 20% కలిపి రాష్ట్రానికి ఇవ్వాలి. గత ఖరీఫ్‌లో రామగుండంలో ఎరువుల ఉత్పత్తి నిలిచిపోవడంతో రాష్ట్ర రైతులకు యూరియా సరఫరాలో తీవ్ర ఇబ్బందులెదురయ్యాయి. 2,05,315 టన్నుల కేటాయింపులకు 1,10,720 టన్నులే సరఫరా కావడంతో లోటు ఏర్పడింది. దీనిని భర్తీ చేయాలని కేంద్రాన్ని పలుమార్లు కోరినప్పటికీ సమయానికి స్పందన లేకపోవడంతో రైతులు నష్టపోయారు. ఉత్పత్తిలో ఎలాంటి అవాంతరాలు వచ్చినా ప్రత్యామ్నాయ ప్రణాళికను కర్మాగారం సిద్ధం చేసుకోవాలి" అని సూచించారు. ఈ సీజన్‌లో సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

సంక్రాంతికి బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌ను సంక్రాంతి నాటికి ప్రారంభించేలా మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఫుడ్ పార్క్‌పై సమీక్షలో తుమ్మల మాట్లాడుతూ "మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.109 కోట్లు. రెండు చొప్పున ప్రైమరీ, కోర్ ప్రాసెసింగ్ సెంటర్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 26 ఎకరాల్లోని పలు ప్లాట్లను కంపెనీలకు కేటాయించారు. 'గొర్లాస్ గ్రీన్ ఫార్మస్ ప్రైవేట్ లిమిటెడ్', 'ఇన్ఫినిటీ ఇండస్ట్రీస్'లకు ప్లాట్లు కేటాయించారు. తాజాగా 'దీపక్ నెక్స్‌జెన్ ఆక్వా' ప్రాజెక్ట్‌కు స్థలం కేటాయింపు జరిగింది. 'దీపక్ నెక్స్‌జెన్' రూ.615 కోట్ల పెట్టుబడులతో 3,200 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి" అని వివరించారు. పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పీఎంకేఎస్‌వై పథకంలో భాగంగా ఫుడ్ పార్క్‌కు సత్తుపల్లి మండలం బుగ్గపాడులో 2016 ఫిబ్రవరి 5న ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 60 ఎకరాల్లో అప్పట్లో తాను మంత్రిగా ఉన్నప్పుడే పునాదులు వేసినట్లు తెలిపారు. నాడు కేటీఆర్ ఆర్భాటంగా శంకుస్థాపన చేసినా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు మొదలవలేదని.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొలువుదీరాక తాను బుగ్గపాడు ఫుడ్ పార్క్ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తుమ్మల వివరించారు.

## అదే మన టార్గెట్...

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి ప్రగతి పథంలో నడిపి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలో ఆయన అధ్యక్షతన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై లోతైన సమీక్ష నిర్వహించిన సీఎం, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి సంబంధించిన స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను అధికారుల ముందుంచారు. గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలు సాధించామని, ఈసారి 17.11 శాతం వృద్ధి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో సాధించిన త్రైమాసిక ఫలితాల కోసం పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురుచూస్తాను. అధికారులు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి" అని అన్నారు. మొత్తం 17 కీలక రంగాల్లో (వర్టికల్స్) సమాన ప్రగతి సాధిస్తేనే రాష్ట్ర జీఎస్‌డీపీ పెరుగుతుందని, పశుసంపద, తయారీ రంగం, మత్స్య పరిశ్రమ వంటి అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన తప్పుడు విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో మనం తెలంగాణతో పోటాపోటీగా ఉండేవాళ్లం. కానీ, గత ప్రభుత్వ చర్యల వల్ల దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏపీ చివరి స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితిని మార్చి, తిరిగి గేరప్ చేసి అగ్రస్థానానికి చేరాలి," అని ఆయన అధికారులను ఉత్తేజపరిచారు. 2024 తర్వాత జీఎస్‌డీపీలో కొంత మెరుగుదల కనిపిస్తోందని, దీనిని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. వ్యవసాయం ఎప్పుడూ డిమాండ్ ఆధారితంగా ఉండాలన్నారు. "వ్యవసాయ రంగంలో ఎంత చేసినా ఇంకా చేయాల్సింది మిగిలే ఉంటుంది. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేయాలి. మన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పంపగలిగితేనే ఈ రంగం స్థిరత్వం సాధిస్తుంది" అని వివరించారు. ఉద్యాన రంగంలో ఏపీ ఇప్పటికే ప్రథమ స్థానంలో ఉందని, ఈ రంగంలోకి సుమారు రూ. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల ప్రణాళికలో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, డిమాండ్ ఆధారిత పంటలు, నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ వంటి పది సూత్రాలను అనుసంధానించాలని సూచించారు.



## 24 గంటల్లో పునర్విభజన వివరాలివ్వండి

హైదరాబాద్ : జీహెచ్ఎంసీ [గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్] డివిజన్ల పునర్విభజనకు సంబంధించిన జనాభా వివరాలు, అధికారిక మ్యాప్‌ను డివిజన్ల వారీగా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని హైకోర్టు బుధవారం నాడు ఆదేశించింది. 24 గంటల్లో ఈ వివరాలను అందుబాటులో ఉంచాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించింది. అభ్యంతరాల స్వీకరణను ఆ తర్వాత రెండు రోజుల పాటు స్వీకరించాలని ఆదేశించింది. లంగర్ హౌజ్, శాలిబండ డివిజన్ల పునర్విభజన సరిగ్గా జరగలేదంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఎల్.రవిచందర్, ప్రభాకర్ వాదనలు వినిపించారు.

భౌగోళిక సరిహద్దులను పరిగణనలోకి తీసుకోకుండా డివిజన్లను పునర్విభజించారని, ఒక డివిజన్ దాని పక్కనున్న మరో డివిజన్ మధ్య జనాభా తేడా 10శాతానికంటే ఎక్కువ ఉండొద్దన్న నిబంధనను పట్టించుకోలేదన్నారు. డివిజన్లకు సంబంధించిన మ్యాప్‌ను కూడా ఇవ్వడంలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వివరాలేవీ లేకుండా ప్రజలు అభ్యంతరాలను ఎలా చెబుతారన్నారు. డివిజన్ల పునర్విభజనపై స్టే ఇవ్వాలని కోరారు. జీహెచ్ఎంసీ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు తెలిపారు.

అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న డివిజన్లు ఇతర నియోజకవర్గాల్లోకి వెళ్లకుండా పునర్విభజన చేసినట్లు ఏజీ తెలిపారు. నిబంధనల మేరకే డివిజన్ల పునర్విభజన చేశామన్నారు. జనాభా, మ్యాప్‌ల వివరాలు అధికారుల వద్ద ఉన్నా.. పరిపాలన దృష్ట్యా వాటిని అధికారిక వెబ్ సైట్‌లో ఉంచలేదన్నారు. వివరాలు లేకపోతే ప్రజలు అభ్యంతరాలు ఎలా చెబుతారని, అధికారులు ఇవ్వకపోతే పిటిషనర్లు వాటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. డిసెంబర్ 31 లోపు డివిజన్లకు సంబంధించిన జనాభాను సర్దుబాటు చేయాలని కేంద్రం గడువు విధించిందని, ఈ ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండాలంటే పిటిషన్లను కొట్టేయాలని ఏజీ వాదించారు. డివిజన్ల పునర్విభజనలో కోర్టులు జోక్యం చేసుకోరాదని ఏజీ వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో జనాభా, మ్యాప్ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో 24గంటల్లోపు అందుబాటులో ఉంచాలని ఆదేశిస్తూ పిటిషన్లపై విచారణ ముగించింది.

## పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ.. టీడీపీలో చేరిన అనుచరుడు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి వలసల బెడద కొనసాగుతోంది. తాజాగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అనుచరుడు, వైసీపీ నేత చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లిలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముందు వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణలో 42 రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ



: తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపై రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో సమీక్షించినట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆయన మంగళవారం దిల్లీలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో ఆధునికీకరిస్తున్న 42 రైల్వేస్టేషన్ల పనులు వేగవంతం చేయాలని రైల్వే మంత్రిని కోరినట్లు చెప్పారు. కొమురవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్ నిర్మాణం ఇప్పటికే 95% పూర్తయిందని, మిగిలింది సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి భక్తులకు అంకితం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు రూ.400 కోట్లతో చేపట్టాల్సిన ఎంఎంటీఎస్ రెండోదశ నెట్‌వర్క్ గురించీ చర్చించినట్లు వెల్లడించారు. దిల్లీలో గత ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓట్ చోరీ ర్యాలీలో ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలను అవమానించినట్లుగా ఉన్నాయన్నారు. ఎక్కడ ఏ విషయాలు మాట్లాడాలో తెలియని స్థితిలో లోక్‌సభ ప్రతిపక్ష నేత ఉండటం దురదృష్టకరమని దుయ్యబట్టారు.

# గాంధీజీని మళ్లీ చంపేస్తారా?

: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం' (ఎంజీనరేగా) పేరు మార్చడంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంజీనరేగా పేరు మార్చడం అంటే జాతిపిత మహాత్మ గాంధీని రెండో సారి హత్య చేయడం లాంటిదేనన్నారు. చాలా ఏళ్లుగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను దూషించిన తర్వాత, ఇప్పుడు వారు (బీజేపీ నేతలు) మహాత్మా గాంధీని లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం ఈ కామెంట్స్ చేశారు.

జాతిపిత మహాత్మా గాంధీ భారత ప్రజల జ్ఞాపకాల నుంచి మాయమైపోవాలి. పిల్లలకు మహాత్మా గాంధీ గురించి తెలియకూడదు. ప్రజల పెదవులపై మహాత్మా గాంధీ పేరు వినిపించకూడదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల జ్ఞాపకాల నుంచి మహాత్మా గాంధీని తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తోంది" అని పి. చిదంబరం తెలిపారు.

స్పీకర్‌కు కాంగ్రెస్ ఎంపీ లేఖ

ఇదిలా ఉండగా, 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం' (ఎంజీనరేగా)ను రద్దు చేస్తూ దాని స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్' (వీబీజీ రామ్ జీ) బిల్లు విషయంలో కీలక పరిణామం జరిగింది. వీబీజీ రామ్ జీ బిల్లును వివరణాత్మక పరిశీలన కోసం సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పార్లమెంటరీ స్థాయీ సంఘం ఛైర్మన్, కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలక పేర్కొన్నారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్ బిల్లు 2025 ద్వారా గ్రామీణుల ఉపాధి, జీవనోపాధిని అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ నిబంధనల స్థాయి, పరిధి, ప్రభావం ముఖ్యంగా గ్రామీణులు, గిరిజనులు, ఆర్థికంగా బలహీన వర్గాలపై పడుతుంది. అందుకే ఈ బిల్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వివరణాత్మక పరిశీలనకు అర్హమైనదని నా అభిప్రాయం. ఇంత పెద్ద బిల్లును పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ పరిశీలన లేకుండానే ప్రాసెస్ చేయడం మంచిది కాదు." అని కోరాపుట్ కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉలక స్పీకర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

స్టాండింగ్ కమిటీలు విధానపరమైనవే కావు. అవి పార్లమెంటు శాసన పనితీరులో అంతర్భాగంగా ఉంటాయి. ముఖ్యంగా చట్టాలు, చట్టబద్ధమైన హామీలు, వికేంద్రీకృత పాలన, గ్రామీణ కార్మికుల హక్కులను ప్రభావితం చేసే సందర్భాలలో పార్లమెంట్ శాసన పనితీరులో స్టాండింగ్ కమిటీలు అంతర్భాగమే. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌కు సంబంధించిన బిల్లు కనుక దీన్ని స్టాండింగ్ కమిటీకి నివేదించకుండా ముందుకు తీసుకురావడం మంచిది కాదని నేను భావిస్తున్నాను. వీబీజీ రామ్ జీ బిల్లును సమగ్ర పరిశీలన కోసం సంబంధిత స్టాండింగ్ కమిటీకి పంపాలి. " అని సప్తగిరి ఉలక వెల్లడించారు.

వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్' (వీబీజీ రామ్ జీ) బిల్లును మంగళవారం లోక్ సభలో కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై, ఇతర నిబంధనలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఎంజీనరేగా నుంచి జాతిపిత గాంధీ పేరును తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని కేంద్రాన్ని నిలదీశాయి. అయినప్పటికీ కేంద్రం వెనక్కి తగ్గలేదు. వీబీజీ రామ్ జీ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది.

ప్రతి గ్రామీణ కుటుంబం నుంచి శారీరక శ్రమ చేసేందుకు సిద్ధంగా ఉన్న వయోజనులకు ఏటా 125 రోజుల పాటు ఉపాధిని కొత్త పథకం కల్పించనుందని ప్రభుత్వం చెబుతోంది. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం కాబట్టి, ఆర్థిక బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయి. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలకు ఈ వాటా 90:10 నిష్పత్తిలో, శాసనసభ ఉన్న ఇతర అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 60:40 నిష్పత్తిలో ఉంటుంది. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం వ్యయాన్ని కేంద్రమే భరిస్తుంది.

## మత్తు వదిలి వెలుగు వైపు అడుగేయండి

-విశ్వ హిందూ పరిషత్

నంద్యాల . డిసెంబర్ 17. (పల్లె వెలుగు ):



విశ్వ హిందూ పరిషత్ మహిళా విభాగం మాతృశక్తి ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు నగర అధ్యక్షులు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల మత్తు పదార్థాల వల్ల యువత ఏ రకంగా నిర్వీర్యం అవుతుందో తెలుపుతూ అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. నగర అధ్యక్షులు సుహాసిని రెడ్డి మాట్లాడుతూ అత్యధిక యువత ఉన్న భారత దేశ భవిష్యత్ నిర్ణయించే విద్యార్థులు మత్తుకు బానిసలైతే వచ్చే అనర్థాలను సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రగతి రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ సందీప్ , నాగిరెడ్డి , మురళి తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మారాలి.. అర్జీదారుడి అంగీకారం లేకుండా ఫిర్యాదులు ముగించొద్దు



ప్రజా వేదికలో న్యాయం జరగడం లేదు: వి.వి.నాయుడు

రాయలసీమ యువజన పోరాట సమితి డిమాండ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%ూ+=ూ%) పనితీరును పూర్తిగా మార్చాలని రాయలసీమ యువజన పోరాట సమితి (%క్రూ%) అధ్యక్షులు వి.వి.నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులోని బిర్లా కంపౌండ్‌లో జరిగిన సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో జరిగే 'ప్రజా వేదిక' కార్యక్రమాలు ప్రజల భూ సమస్యలు, రెవెన్యూ చిక్కులను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారు..

గ్రామ, మండల స్థాయిల్లో న్యాయం జరగక, చివరి ఆశగా ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తున్నారని నాయుడు తెలిపారు. అయితే, అధికారులు సమస్యను పరిష్కరించకుండానే, 75 రోజుల గడువు పేరుతో మొక్కుబడిగా అర్జీలను క్లోజ్ చేస్తున్నారని మండిపడ్డారు. అర్జీదారుడి వద్ద సంతకం తీసుకుని, సమస్య పరిష్కారమైందంటూ మెసేజ్‌లు పంపడం ప్రజలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

అర్జీదారుడి పూర్తి అంగీకారం లేకుండా కంప్లైంట్‌ను క్లోజ్ చేసే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు నివేదికలు ఇచ్చే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గడువు దాటిన ఫిర్యాదులపై ఉన్నతాధికారుల సమీక్ష ఉండాలని సూచించారు. నిరక్షరాస్యులైన పేదలకు అర్జీలు రాసే ఉచిత సౌకర్యాన్ని కలెక్టరేట్లలో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు మల్లికార్జున, గిడ్డయ్య, హరిదాసు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వి.బి.జి.రామ్.జి. బిల్లును వెనక్కి తీసుకోవాలి. వ్యవసాయ కార్మిక సంఘం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదల కడుపు కొట్టే బిల్లును వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల నాయకులు బండి రత్నమయ్య అధ్యక్షతన నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ సెంటర్లో కేంద్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చే. బిల్లును బిల్లును వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్. సిఐటియు. మహమ్మద్ గౌస్,లక్ష్మణ్, బాల వెంకట్ సీనియర్ నాయకులు తోట. మద్దులు బిల్లులు దగ్ధం చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో వామపక్ష 60 మంది ఎంపీలు గ్రామీణ వలసలు. పేదలకు కడుపు నింపే చట్టం కావాలని. యూపీఏ2 ప్రభుత్వాన్ని బలపరిచిన సందర్భంగా. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ చట్టాన్ని పార్లమెంట్లో చట్టం చేశారు. దేశంలో ఈ చట్టం వచ్చినాక గ్రామీణ పేదలు సన్నా సన్నా. చిన్న రైతుల భూములు సాగు లోకి వచ్చాయి. మరియు వలస కూలీల వలసలు కొత్త తగ్గాయి గ్రామీణ పేదల పిల్లల చదువులు పెరిగాయి. బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రాష్ట్రాల పరిధిలో ఉండేవి ఆ హక్కును తొలగించి కేంద్ర ప్రభుత్వం ఎన్.ఐ.సి పేరుతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ఆధీనంలో ఉంచుకొని ఆ చట్టాన్ని సంవత్సరం సంవత్సరం బడ్జెట్లో కోతలు విధిస్తూ గ్రామీణ పేదల కూలీల ఉపాధి దెబ్బతీస్తూ పేదల మరింత పేదలు చేస్తూ కేంద్రం ప్రభుత్వ పేదలకు ఆర్థికంగా ఉపయోగపడే చట్టాన్ని పేరు మార్చి కొత్తగా. విబి. జి. రామ్. జి.బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం ముఖ్య ఉద్దేశం నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ వాటికి దోచి పెట్టడానికి ఈ చట్టాన్ని ప్రవేశపెడుతున్నారని, పిట్టలను పంపి గద్దల కేసినట్టు పెట్టుబడిదారుల దోచిపెట్టడానికే బిజెపి ప్రభుత్వం బిల్లును పేరు మారుస్తుంది కావున గ్రామీణ పేదలకు కడుపు కొట్టే చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసా కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి రత్నమయ్య, కృష్ణ,సత్యం, శ్రీనివాసులు, రంగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ, నాగార్జున నాయక్,హమాలి నాయకులు పాల్గొన్నారు.

## పీపీపీ విధానంలోనే వైద్య కళాశాలలు.. అవి ప్రభుత్వ ఆస్తులే

- నిబంధనలన్నీ ప్రభుత్వానివే.. నడిచేది ప్రభుత్వ పేరుతోనే
- పీపీపీలో రోడ్లు వేస్తే అవి ప్రైవేటు రోడ్లు అవుతాయా?
- రుషికొండ ప్యాలెస్ ఓ 'వైట్ ఎలిఫెంట్'.. ఆ నిధులతో రెండు కాలేజీలు వచ్చేవి
- 5వ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

రాష్ట్రంలో పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో నిర్మిస్తున్న వైద్య కళాశాలలపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. పీపీపీ పద్ధతిలో కళాశాలలు నిర్మించినప్పటికీ, అవి ప్రభుత్వ మెడికల్ కాలేజీలుగానే కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు వైద్య కళాశాలల నిర్మాణం, ప్రభుత్వ విధానాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలు ప్రభుత్వానివే..

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పీపీపీ విధానం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తున్నారంటూ కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని



మండిపడ్డారు. "పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టినా, వాటి నిర్వహణ ప్రభుత్వ నిబంధనల మేరకే జరుగుతుంది. కళాశాలలు ప్రభుత్వ పేరుతోనే నడుస్తాయి. ఇందులో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. తద్వారా పేదలకు ఉచిత వైద్యంతో పాటు, రాష్ట్రంలో మెడికల్ సీట్లు కూడా భారీగా పెరుగుతాయి," అని చంద్రబాబు వివరించారు. రోడ్లు ప్రైవేటువి అయిపోతాయా? విమర్శకులకు గట్టి కౌంటర్ ఇస్తూ.. "దేశంలో, రాష్ట్రంలో ఎన్నో రోడ్ల నిర్మాణం పీపీపీ పద్ధతిలోనే జరుగుతోంది. అంతమాత్రాన ఆ రోడ్లు ప్రైవేటు వ్యక్తుల సొంతం అయిపోతాయా?" అని సీఎం ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ఇదే విధానంలో చేపడుతోందని



గుర్తుచేశారు. తాము చేస్తున్న పనులపై విమర్శలు వస్తాయని భయపడబోమని, ప్రజలకు వాస్తవాలు వివరించి ముందుకు సాగుతామని తేల్చిచెప్పారు.

రుషికొండ ప్యాలెస్.. ఓ వైట్ ఎలిఫెంట్

గత ప్రభుత్వ హయాంలో విశాఖలోని రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ గురించి ప్రస్తావిస్తూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేవలం విలాసాల కోసం రూ.500 కోట్లు ఖర్చు పెట్టి రుషికొండ ప్యాలెస్ కట్టారు. ఆ డబ్బు ఉండి ఉంటే పేదల కోసం రెండు మెడికల్ కాలేజీలను నిర్మించుకునేవాళ్లం. ప్రజాధనం వృధాగా మారిన ఆ ప్యాలెస్ ఇప్పుడు ఓ 'వైట్ ఎలిఫెంట్' (నిరుపయోగం)గా మారింది," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## నేటి ఆధునిక ప్రపంచములో కంప్యూటర్ విద్య తప్పని సరి. రావూస్ కళాశాలల. అధినేత అప్పారావు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ లో కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేసిన ముఖ్య అతిదులు రావూస్ కళాశాలల అధినేత అప్పారావు , మరియు ప్రముఖ సైకోరియాసిస్ట్ డాక్టర్ అరిఫా భాను,సి. ఎం. ఎస్. జూనియర్ కాలేజ్, ఎస్. వి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్ . ఆల్ మదద్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ మా ఆల్ మదద్ ఫౌండేషన్ సంస్థ గత పద హైదు సంవత్సరాలనుండి నంద్యాల ప్రాంతం లో అనేక సేవా సామాజిక కార్యక్రమములు చేస్తువాస్తున్నది. అందులో భాగంగానే నేటి యువతకు కంప్యూటర్ విద్య అత్యవసరం అని భావించి తక్కువ పీజులతో కంప్యూటర్ విద్యను అందిస్తూ వస్తున్నామని. భారత ప్రభుత్వముచ్చే గుర్తింపు పొందిన మినిస్టర్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండీ సర్టిఫికెట్ అందిస్తున్నామని తెలిపారు. నేటి నుండీ సాయంత్రం 5.30 నుండీ 7.30 వరకు ప్రత్యేక కంప్యూటర్ క్లాస్ లు ప్రారంభిస్తున్నామని దేనిని నంద్యాల పట్టణ పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




రావూస్ కళాశాలల అధినేత అప్పారావు మాట్లాడుతూ నా రావూస్ జూనియర్ కాలేజ్ మొదటి బ్యాచ్ స్టూడెంట్ రహీమ్ ఈ రోజు సమాజములో స్కూల్ ను కంప్యూటర్ సెంటర్ ను సేవా భావముతో నడుపుతూ ఉన్నందుకు చాలా గర్వాంగా, సంతోషంగా ఉన్నదని, ముఖ్యంగా కంప్యూటర్ సెంటర్ ద్వారా విద్యార్థులకు మంచి మానవ సంబంధాలు, నైపుణ్య విద్యను అందించడంచాలా సంతోషం గా ఉన్నదని, నేడు ప్రపంచం మొత్తం టెక్నాలజీ తో అభివృద్ధి చెందుతా ఉన్నదని ఈ పోటీ ప్రపంచములో కంప్యూటర్ విద్య అత్యవసరం అని విద్యార్థులు కూడా మంచి ఉన్నత స్థానములో ఉండేవిధంగా క్రమశిక్షణతో మెలిగాలని కోరారు. అరిఫా భాను మాట్లాడుతూ నేటి యువత కు నైపుణ్య విద్యాతో పాటు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చేవిధముగా కష్టపడి చదివి భవిషత్తు ను బంగారుబాటగా మార్చు కోవాలని కోరారు. ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ నిర్వహిస్తున్న ఆకుమల్ల రహీమ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎస్ వి డీగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్ మాట్లాడుతూ ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ద్వారా ఆకుమల్ల రహీమ్ పేద విదయోర్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ అనేక రకాల సేవా సామాజిక కార్యక్రమములు నిర్వహిస్తున్న దుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఇంచార్జ్ ఆకుమల్ల రహీమ్, ఎస్ వి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సంస్కృతిక విభాగపు జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి, ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఫాకల్టీ అబ్దుల్ మజీద్, రియాజ్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కొనసాగుతోన్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం.

**వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష.**

పల్లె వెలుగు సచివాలయం.

ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ప్రజంటేషన్లు ఇచ్చిన ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ

వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తాను. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేసి లక్ష్యాలను చేరుకోవాలి.

గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగాం. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం.

మొత్తం 17 వర్టికల్స్ లో మనం ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుంది.

లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలి.

వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలి. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకం. జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలి.

అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నాం.

ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం.

వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలి.

పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయండి.

గతంలో తెలంగాణతో పోటా పోటీగా



ఉండేవాళ్లం.

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరింది.

దీన్ని తిరిగి గేరప్ చేయాలి. అగ్ర స్థానానికి చేరాలి.

2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగు అయ్యింది. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలి. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా ఇంకా మిగిలే ఉంటుంది. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలి.

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుంది.

అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలి. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉంది.

రబీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలి.

డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలి.

హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నాం.

రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నాం.

2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.

ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుంది.

గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవల్ని వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోండి.

దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలి. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలి. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకం.

బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్ ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడండి.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...

విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలి.

సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలి. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని చెప్పారు.

## ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ లోగో జాకెట్‌ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు అమరావతి .

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేడు తన విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ 50 ఏళ్ల స్వర్ణోత్సవ లోగో జాకెట్‌ను ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఉర్దూ వారోత్సవాల'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి, పరిరక్షణకు ఉర్దూ అకాడమీ గత ఐదు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. 50 ఏళ్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అకాడమీ ప్రతిష్టను చాటిచెప్పేలా ఈ లోగోను రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉర్దూ భాషా సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఉర్దూ వారోత్సవాల ద్వారా విద్యార్థులకు, కవులకు మరియు భాషాభిమానులకు పెద్దపీట వేస్తున్నామన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ బలోపేతానికి మరియు మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి , ఉర్దూ అకాడమీ అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు



- అప్పటికీ చెల్లించకపోతే మున్సిపల్ సేవలు కట్
- రెవెన్యూ, అడ్మిన్ సిబ్బందితో కమిషనర్ పి.విశ్వనాథ్
- టాప్-20 మొండి బకాయిదారులపై ప్రత్యేక ఫోకస్
- ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల మానిటరింగ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో పన్ను ఎగవేతదారులకు, దీర్ఘకాలిక పెండింగ్లతో ఉన్న పన్నుదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ రెవెన్యూ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్వోలు, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టాప్%-%20 మొండి బకాయిదారులపై తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ నెలాఖరులోగా మొండి బకాయిలను సమన్వయంతో రాబట్టాలని, ప్రగతి పన్నుల ఆవశ్యకతను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు.

ప్రతి పన్ను ఎగవేతదారుడికి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పన్నుదారులకు ముందుగా రెడ్ నోటీసులు ఇవ్వాలని, అయినప్పటికీ స్పందించకపోతే మున్సిపల్ సేవలను నిలిపివేయాల్సి వస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఆస్తి పన్ను మాత్రమే కాక తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు వంటి అన్ని వసూళ్లపై నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల పురోగతిని మానిటర్ చేయాలని, లక్ష్యాలు నెరవేర్చడంలో ఎటువంటి నిర్లక్ష్యానికీ తావులేదని హెచ్చరించారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజీద్, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి కావాలి
- రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



నగరంలోని 52 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని, వార్డుల వారీగా సమీక్షించారు. రూ.23 కోట్లు సాధారణ నిధులతో, రూ.1.50 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులతో, రూ.60 లక్షలు ఎన్‌క్యాప్ నిధులతో జరుగుతున్న పనులపై కమిషనర్ పురోగతి వివరాలు తెలుసుకున్నారు. పనుల నాణ్యత, వేగం, పర్యవేక్షణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైన చోట గుత్తేదారులపై ఒత్తిడి పెంచి, జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు

# డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి
పోలియో చుక్కలు వేయాలి
జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

డిసెంబర్ 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేసి, వంద శాతం శిశువులకు పోలియో చుక్కలు వేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 21వ తేదీన జిల్లాలో మొత్తం 3 లక్షల 52 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 1,600 పోలియో బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో



గ్రామీణ ప్రాంతాల్లో 1,180 బూతులు, పట్టణ ప్రాంతాల్లో 420 బూతులు, 52 ట్రాన్సిట్ పాయింట్లు, 63 మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అలాగే డిసెంబర్ 22 మరియు 23 తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడానికి 5 లక్షల 14 వేల ఇళ్లను లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, విద్యా శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి పోలియో చుక్కల పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేయాలని, ఫ్లెక్సీలు, పోస్టర్లు, మైక్ ప్రచారం, మీడియా ద్వారా సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్వో డాక్టర్ ఎం భాస్కర్, డి.ఐ.ఓ డాక్టర్ ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం
త్వరితగతిన మంజూరు చేయాలి
జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు...

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జేసీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకూడదని, అలాంటివి జరిగితే చట్ట ప్రకారం కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు...

డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న



ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉద్యోగాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వారికి త్వరితగతిన నియామకాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... అదే విధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో పెండింగ్ లో ఉన్న 152 మంది బాధితులకు ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ లో రావాల్సిన మానిటరీ రిలీఫ్ కు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు..జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక అక్టోబర్ 3, 2025 తేదీన జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు..

డివిఎంసీ మెంబర్ సురేంద్ర



మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బాలికల హాస్టల్ లలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రతి స్టేషన్ లో ఎస్సీ,ఎస్టీ లకు సంబంధించి బుక్ అయ్యే కేసుల వివరాలను సభ్యులకు అందజేయాలని కోరారు. డివిఎంసీ మెంబర్ మాలతి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ భవన మరమ్మతులకు ఎంపీ కేటాయించిన నిధులను వినియోగించుకుని భవన మరమ్మతుల పనులు చేయాలని కోరారు. డివిఎంసీ మెంబర్ వెంకట నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న వితంతువు పెన్షన్ లను శాంక్షన్ చేయించాలని కోరారు.

సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డివిఎంసి సభ్యులు సురేంద్ర, సురేష్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి , మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## హజ్ యాత్రికులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్

-విజయవాడ నుంచి వెళ్ళేవారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం
-సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు

అమరావతి. పల్లె వెలుగు. డిసెంబరు17:

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అమరావతి లో బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి వెల్లడించారు. ఆదాయం తో



నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాల నుండి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి హజ్ కి వెళ్లే వారంతా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు..

మహానంది, పల్లె వెలుగు :

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు ఆలయ అధికారులచే వేద పండితులు వైభవంగా నిర్వహించారు. బుధవారం మార్గశిర బహుళ త్రయోదశి,మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేద పండితులు వేద మంత్రాలతో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యహవాచనం, ద్రవ్యపూజల అనంతరం పంచామృతంతోపాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## న్యాయ వ్యాజ్య విధానం-2025 పరిశీలనకు మంత్రి వర్గ ఉపసంఘం




-సత్వర న్యాయానికి చర్యలు- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి. పల్లె వెలుగు: డిసెంబరు 17:**

అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని వృద్ధి చేయడం, లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని చూపడం, పారదర్శకత, వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, జవాబుదారీతనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.

లిఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం-2025" ను సమీక్షించి తగిన సూచనలు, సలహాలు అందించడానికి మంత్రుల బృందంతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మంత్రుల కమిటీ లో తనతో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,హోమ్ మంత్రి వంగలపూడి అనిత,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు సభ్యులు గా ఉన్నామని తెలిపారు. న్యాయశాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన బిల్లును రద్దు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు డిమాండ్.

**పల్లె వెలుగు నంద్యాల.**

దేశవ్యాప్తంగా వామపక్ష ఐక్య పోరాటాల ఫలితంగా 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకురావడం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం హేయమైన చర్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష్ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్. విమర్శించారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందని. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందని గ్రామీణ కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని

ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకని రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కలిపించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందని ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమని పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నా రని ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారని మహాత్మా గాంధీ పేరు వింటుంటే మోడీ కు నిద్ర పట్టడం లేదని చట్టాని మొత్తం రద్దు చేసేందుకే ఈ కొత్త బిల్లు అని వెంటనే నూతన బిల్లును రద్దు చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## ఘనంగా పీసీసీ చీఫ్ షర్మిలమ్మ పుట్టినరోజు వేడుకలు

వైఎస్ ఆశయాల వారసురాలు షర్మిల: మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కళా వెంకట్రావు భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి షర్మిలమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ.. ప్రజాసేవను జీవన లక్ష్యంగా మలచుకున్న ధైర్యశాలి వైఎస్ షర్మిల అని కొనియాడారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయగా పాదయాత్రల ద్వారా ప్రజల నాడి తెలుసుకున్నారని, అన్యాయాన్ని ప్రశ్నించే తత్వం ఆమె సొంతమన్నారు. ఎన్ని రాజకీయ అడ్డంకులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో పార్టీని బలోపేతం చేస్తున్నారని, ఆమెకు మరిన్ని రాజకీయ విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని బాషా మాట్లాడుతూ.. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి షర్మిల నిదర్శనమని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని ప్రశంసించారు.

పాల్గొన్న నాయకులు:

ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ. సూర్య ప్రకాశ్ రెడ్డి, ఓబీసీ సెల్ చైర్మన్ డి.వి. సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే. రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎం. శివానంద్, నాయకులు రియాజుద్దీన్, ఈ. లాజరస్, రేపల్లె ప్రతాప్, బి. హైమావతి, సత్యరాజు, మాలిక్ బాషా, కిషోర్, కేశవరెడ్డి, రవి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఏ. సలోమీ, బి. సుమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# భారమవుతున్న సర్వేలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 17:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేలతో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులకు అందేలా ఈ సర్వేలను నిర్వహిస్తూ ఉంది. గతంలోకుటుంబం మ్యాపింగ్ జరగకపోవడం వల్ల పేద కుటుంబాలు రేషన్ కార్డులు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడ్డాయి. నిరుద్యోగులను గుర్తించి వర్క్ ఫ్రం హోం పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కౌశలం పేరుతో ఇటీవల సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో కుటుంబ మ్యాపింగ్ కూడా సరిగా లేకపోవడం వల్ల నిరుద్యోగులను గుర్తించడంలో కూడా ఇబ్బందులు తలెత్తాయి వీటన్నిటిని దృశ్య ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయించాలని నిర్ణయించింది. ఈ సర్వేలో ప్రజలు నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నది ఇంటింటికి వెళ్లి కుటుంబాలు ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ వివరాలు నమోదు చేస్తారు సర్వే ఆధారంగా సేకరించిన డేటాతో అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరడంతో పాటు కుటుంబ ప్రయోజనా పథకాలకు సంబంధించి కార్డ్లను జారీ చేయనున్నారు. ఇం దుకు సంబంధించి సచివాలయ ఉద్యోగులకు రెండు రోజులపాటు శిక్షణ కూడా ఇచ్చారు. సచివాలయ ఉద్యోగులు వివిధ సర్వేలతో పాటు బిఎల్ఓ విధులను కూడా నిర్వహిస్తున్నారు . మరోవైపు భూవివాదాలను పరిష్కరించడానికి స్పష్టమైన భూ రికార్డులను సృష్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయిస్తుంది. మరోవైపు స్వామిత్వ కు సంబంధించి ఇంటి యజమానులకు నోటీసులను జారీ చేయడంలో పంచాయతీ కార్యదర్శులు బిజీ బిజీగా ఉన్నారు. ఇంటి యజమానులకు నోటీసులు జారీచేసిన 21 రోజుల లోపుగా సర్వేలపై ఎలాంటి అభ్యంతరాలు లేవని సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఇందులో అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు గ్రామపంచాయతీల పరిధిలో ఇంటి పన్ను వసూళ్లను డిసెంబర్ ఆఖరిలోగా 50 శాతం పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇలాంటి పరిస్థితులలో తలమునకలవుతున్న సిబ్బందికి యూనిఫైడ్ ఫ్యామిలీ పేరుతో మరో సర్వేకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేలన్ని పూర్తికాక కొత్త సర్వేలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టుతూ ఉండటంతో సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఈ కారణంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలు సిబ్బందికి అదనపు భారంగా మారుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

## బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఉచిత టెలికాం శిక్షణ

ఐటీఐ, డిప్లొమా విద్యార్థులకు సదవకాశం

శిక్షణతో పాటు ఉద్యోగ కల్పనకు సహకారం

పీజీఎం జి.రమేష్ వెల్లడి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' (%ూవీఖవ్%) కింద బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఉచిత టెలికాం నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సుల వివరాలు:

ముఖ్యంగా ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు, డిప్లొమా ఫైనల్ ఇయర్ చదువుతున్న వారి కోసం ఈ కోర్సులను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో వైర్‌లెస్ టెక్నీషియన్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ స్ప్లైసర్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ అందిస్తూ, ఉద్యోగ నియామక సహాయం (%జీశీవ-ూాంంఱఽఝఅవ%) కూడా అందిస్తామని తెలిపారు.రిజిస్ట్రేషన్ వివరాలు:

ఈ శిక్షణ తరగతులు డిసెంబర్ 22 నుంచి హైదరాబాద్ ఎర్రగడ్డలోని రీజినల్ టెలికాం ట్రైనింగ్ సెంటర్ (%=ుజ%)లో ప్రారంభమవుతాయి. సీట్లు పరిమితంగా ఉన్నందున, ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 19వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల లోపు %=ుజ% కార్యాలయంలో నేరుగా హాజరై పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.కావలసిన ధృవపత్రాలు:

నమోదు సమయంలో అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో సమర్పించాలి. 18 ఏళ్లు నిండిన వారికి ఈ అవకాశం వర్తిస్తుంది. మరిన్ని వివరాలకు %షుషు.తీష్ట్రఎు.ఎంఅశ్రీ.ఉశీ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని పీజీఎం కోరారు.

## బి డి(బాంబ్ డిస్పోజల్) టీంకు సంబంధించి 02 రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**





నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నేడు బి డి టీం (బాంబ్ డిస్పోజల్ టీం) సంబంధించి 2 రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించారు. ఈ కోర్స్ పోలీస్ టీమ్ సభ్యుల ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ మాట్లాడుతూ ఇందులో బి డి టీం సభ్యులకు ఆధునిక సాంకేతికతలు, బాంబు డిటెక్షన్ మరియు డిస్పోజల్ పద్ధతులపై శిక్షణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

పోలీసు బాంబ్ డిటెక్షన్ టీమ్ ముఖ్యమైన బందోబస్తులలో భద్రతా తనిఖీలకు కీలక పాత్ర పోషిస్తుంది.

వి వి ఐ పి/వి ఐ పి సందర్శనలు, పెద్ద సమావేశాలు, మతపరమైన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా యాంటీ-సబోటేజ్ చెక్‌లు చేస్తాయి, అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా ఐ ఈ డి లను తనిఖీ చేసి, ప్రజలను రక్షిస్తాయి.

స్నిఫర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్లు, ఎక్స్-రే స్కానర్లతో రోప్ పార్టీలు ఏర్పాటు చేసి, మార్గాలు, వేదికలను తనిఖీలు చేస్తాయి.ఈ బృందాలు ఉగ్రవాద బెదిరింపులను నివారించడం, ప్రజా జీవన, ఆస్తులను కాపాడటం వంటి లక్ష్యాలతో ఏర్పడ్డాయని తెలియజేస్తూ ఇలాంటి రిఫ్రెషర్ కోర్సులు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్ ,సురేష్ బాబు మరియు బాంబు డిటెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజకుల్లాయప్ప

గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 17




ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ, సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. రాజా కుళ్లాయప్ప, తన శిక్షణ పూర్తి చేసిన అనంతరం చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లో పి.ఎస్.ఐగా విధులు నిర్వహించారు. అనంతరం పూర్తి బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై గూడూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్.హెచ్.ఓగా నియమితులై,బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా బి. రాజా కుళ్లాయప్ప మాట్లాడుతూ, గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సామాజిక వ్యతిరేక శక్తులు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు తక్షణమే తమ ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే, ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదేవిధంగా, ప్రజలకు ఎలాంటి సమస్యలు, అన్యాయాలు జరిగినా, లేదా పోలీస్ సహాయం అవసరమైన సందర్భాలలో నేరుగా గూడూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, ప్రజల హక్కుల పరిరక్షణకు మరియు న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రజల సహకారంతో గూడూరు పట్టణంలో శాంతి భద్రతలు మరింత మెరుగుపరచడం, నేరరహిత వాతావరణాన్ని నెలకొల్పడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖతో సమన్వయం కలిగి పనిచేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## ఏపీ మోడల్ స్కూల్ కి సీసీ రోడ్డు ప్రారంభం





**విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా మోడల్ స్కూల్ కి సిసి రోడ్డు**

పల్లె వెలుగు కర్నూల్ రిపోర్టర్ :

ఓర్వకల్లు మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ కు ఈరోజు సిసి రోడ్డు ప్రారంభంలో విద్యార్థి సంఘాల నాయకులు వేళ్ళి పరిశీలించడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్విఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ మాట్లాడుతు ఏపీ మోడల్ స్కూల్ కి సరైన దారి లేక విద్యార్థులు, అటోడ్రైవర్లు, తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొన్నారు అలాగే వర్షం పడితే నడవడానికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు విద్యార్థులు ఈ విషయం పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి అలాగే ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఎన్నో అందజేసినప్పటికీ ఎట్టాకేలకు ఈరోజు ఏపీ మోడల్ కి సిసి రోడ్డు ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, అంతేకాకుండా ఈ సిసి రోడ్డు ప్రారంభానికి కృషిచేసిన పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారికి విద్యార్థుల తరపున అలాగే విద్యార్థి సంఘాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అదే విధంగా సిసి రోడ్డు పనుల గురించి ఓర్వకల్లు ఇంచార్జ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంగస్వామి ని కలిసి చర్చించి త్వరగా పూర్తిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్(ఎపి ఎస్ ఎఫ్ ) రాష్ట్ర నాయకులు నాగసురేంద్ర యాదవ్, ఎల్లయ్య సుబ్బయ్య, నాగరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గము బద్వేల్ టౌన్‌కు చెందిన శ్రీ బత్తల శ్రీనివాస రెడ్డి గతంలో సోషల్ మీడియా యాక్టివిస్టుగా పార్టీ కోసం సేవలు అందించారు.

బద్వేల్ డిసెంబర్ 17 (పల్లె వెలుగు)



ప్రస్తుతం జీవనోపాధి కోసం కువైట్‌లో కార్మికునిగా పనిచేస్తూ, తన కుమార్తె (చెవిటి, మూగ కలిగిన వికలాంగురాలు) యొక్క కంటి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రావడం జరిగింది. ఈ క్రమంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ఏపీ పోలీసులు అరెస్ట్ చేసి కడపకు తరలించారు. కోర్టు ద్వారా బెయిల్ మంజూరు అయ్యే సమయంలో మరొక కేసు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఈ విషయాన్ని బద్వేల్ నియోజకవర్గ %హా=జూ% అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు, కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై.యస్. అవినాష్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనిపై స్పందించిన శ్రీ అవినాష్ రెడ్డి గారు, %హా=జూ% లీగల్ టీమ్‌తో చర్చించి, శ్రీ బత్తల శ్రీనివాస రెడ్డి గారికి బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తున్నారు.ఈ సందర్భముగా ఈ రోజున శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి, వారి శ్రీమతి, పిల్లలు, తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పి, వారి కుమార్తె చికిత్స నిమిత్తం రూ. 50,000/- ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించడం జరిగినది.అలాగే పార్టీ తరపున కూడా అన్ని విధాల అండదండలు, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## దివ్యాంగులకు వైద్యుల సేవా కార్యక్రమం.

**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన వైద్యులు.**

**సేవా కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు రాకేష్ రెడ్డి, అనిల్ కుమార్, భార్గవ వర్ధన్ రెడ్డి, పెసల అశోక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా మాసోత్సవం లో భాగంగా సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,అధ్యక్షులు రమణయ్య నిర్వహణలో జరిగిన సేవా కార్యక్రమంలో వైద్యులు రాకేష్ రెడ్డి ,అనిల్ కుమార్ ,భార్గవ వర్ధన్ రెడ్డి,పెసల అశోక్ పాల్గొని దివ్యాంగులకు చక్రాల కుర్చీలు రెండు, ఒక వినికిడి యంత్రం, ముగ్గురికి చంక కర్రలు, బాలికకు మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో దివ్యాంగులకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందజేస్తూ వస్తున్నామని భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు సహకారం కొనసాగిస్తామని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ద్వారా ఇప్పటివరకు గత 15 సంవత్సరాల కాలంలో 3000 మంది పైగా దివ్యాంగులకు హెల్త్ కార్డులు అందజేయడం జరిగిందని, వాటి ద్వారా దివ్యాంగులు నంద్యాల ఐఎంఏ వైద్యుల ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత ఓపిడి సేవలు అందుకుంటున్నారని తెలియజేశారు. భారతదేశంలో నంద్యాల ఐ ఎం ఎ శాఖ మాత్రమే ఈ విధమైన నిరంతర సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సహకరించిన వైద్యులను సంఘం తరఫున శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామలింగం, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

## నంద్యాలలో క్రిస్మస్ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు.

### స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించిన మైనారిటీ సంక్షేమ అధికారిని ,ఎన్ఎండి ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నంద్యాలలో నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, బుధవారం నాడు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని శ్రీమతి సయ్యద్ సబిహా పర్వీన్ మరియు టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ వేదికను సందర్శించారు. నంద్యాలలోని డానియల్ పురం వద్ద గల సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో డిసెంబర్ 20 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు నుండి వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి, కార్యక్రమ నిర్వహణ, అతిథులకు ఏర్పాటు చేయాల్సిన 'హై టీ' ప్రోగ్రాం మరియు ఇతర వసతులపై చర్చించారు. ఈ క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా మరియు క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్ఎండి ఫరూక్ , రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ , జి. రాజకుమారి మరియు అధికారులు, ప్రముఖులు పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33 వ వార్డు టిడిపి ఇంచార్జి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో'

**?నిద్రమత్తు వదిలించేందుకు పోలీసుల ప్రత్యేక చర్యలు**
**?జాతీయ రహదారులపై అర్ధరాత్రి నుంచి తనిఖీలు**
**?జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ముమ్మరంగా అమలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు 'స్టాప్ - వాష్ అండ్ గో' (ఆగండి - ముఖం కడుక్కోండి - వెళ్ళండి) అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అర్ధరాత్రి, తెల్లవారుజాము సమయాల్లో వాహనదారులు నిద్రమత్తుకు గురై ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

?నిద్రమత్తు వదిలేలా..

జిల్లాలోని ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న జాతీయ రహదారులు (%చీఎ-40, చీఎ%-44)పై పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై రహదారులపై వెళ్లే లారీలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, రవాణా వాహనాలను నిలిపివేస్తున్నారు. డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి, వారిలో ఉన్న నిద్రమత్తును వదిలించి, కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాతే పంపిస్తున్నారు.

?నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు..

ఈ తనిఖీల్లో భాగంగా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలిస్తున్నారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## నన్నూరు బైరెడ్డి కాలనీ లో నూతన విద్యుత్ కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలి

### -గ్రామస్తులకు కాలనీవాసులు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్




నన్నూరు బైరెడ్డి కాలనీ ఎస్సీ ఏరియా లో ఉన్న కరెంటు స్తంభాన్ని మార్చాలని ఓర్వకల్ విద్యుత్ ఏఈ వారిని స్తంభాన్ని మార్చాలని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు ఎస్ మధుసూదన్ ఆర్ మహేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు ప్రజలు అనేక సంవత్సరాలుగా కరెంటు స్తంభం లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనేకసార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా స్పందించలేదని ఇప్పటికైనా తమరు స్పందించి తగ్గులో ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు విద్యుత్ ఏఈ స్పందించి తక్షణమే గ్రామ లైన్ మెన్ కి ఫోన్ చేసి మాట్లాడి కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

పల్లె వెలుగు శ్రీశైలం..



శ్రీశైలంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.

కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలపుష్పోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.

కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఘనంగా వైఎస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు వేడుకలు





కర్నూలు . డిసెంబర్ 17 . (పల్లె వెలుగు ): కర్నూల్ పాణ్యం నియోజకవర్ లో అనాధ ఆశ్రమంలో ఏఐసీసీ సభ్యులు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు %డ% కర్నూలు జిల్లా ఇన్చార్జి జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం అనాధ బాలికల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.అంతేకాకుండా ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, కొనియాడారు.అంతేకాకుండా మీ రాజకీయ ప్రస్థానం లో ఆశించిన ప్రతి లక్ష్యం విజయవంతం కావాలని,బడుగు బలహీన వర్గాల స్వరంగా మీ నాయకత్వం ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ కేకేసీ చైర్మన్ పఠాన్ అభిబ్ ఖాన్, అలాగే నంద్యాల పార్లమెంట్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

ఆళ్లగడ్డ డిసెంబర్ 17, పల్లె వెలుగు



ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఆళ్లగడ్డ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బరగోర్ల హుస్సేన్ భాష ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవల గుర్తించుకొని ఉక్కు మహిళగా ఆమెకు బిరుదులు ఇచ్చారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆంధ్ర ఉక్కు మహిళ అంటే షర్మిలమ్మ అనే లాగా పార్టీ కోసం ప్రజల సంక్షేమ కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలకు అందరికీ అధికారాన్ని ఇప్పించాలని తాపత్రయంతో ఆమె అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఆమెకు సహకారంగా మనమందరం నిలిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చుకొని ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి మహిళా ముఖ్యమంత్రిని చేసుకుందామనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ మజీద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమిత్ర, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సుధీర్ పాల్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెస్లీ, నంద్యాల జిల్లా నాయకులు భాషా, డిసిసి ఉపాధ్యక్షులు సిరివెళ్ల మండల నాయకులు సలీం అధ్యక్షులు చాగలమరి మండలాధ్యక్షులు గౌసెపాక్ ఆళ్లగడ్డ నాయకులు రసుల్దీన్, చాంద్, సుబ్బయ్య , ఆళ్లగడ్డ మండల ఉపాధ్యక్షులు ఉసముల శేఖర్, హారం రషీద్, పవన్ సాదిక్ షరీఫ్ శంషుద్దీన్ తదితర పాల్గొన్నారు.

## నంద్యాల I టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నడిగడ్డ వీధిలో జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా, నంద్యాల ఏఎస్పీ జావలి మేడమ్ ఆధ్వర్యంలో, నంద్యాల 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ వీధిలో 16.12.2025 తేదీన రాత్రి సుమారు 8.00 గంటలకు పబ్లిక్ టాయిలెట్ల సమీపంలో జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిలను నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేయడం జరిగింది.

ఈ కేసులో ఫిర్యాదుదారుడు కటికే ఆసిఫ్, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి పేరు కటికే ఖాలిద్, నివాసం నడిగడ్డ వీధి, నంద్యాల టౌన్. ఈ ఘటనకు సంబంధించి అదే వీధికి చెందిన

1. షేక్ సమీర్, వయస్సు 25 సంవత్సరాలు, తండ్రి పేరు షేక్ మహబూబ్ బాష
2. షేక్ వసీం ఏ దుమ్ముగాడు, వయస్సు 24 సంవత్సరాలు, తండ్రి పేరు షేక్ మహబూబ్



3. షేక్ సొహైల్, వయస్సు 24 సంవత్సరాలు, తండ్రి పేరు షేక్ ఇస్మాయిల్
4. షేక్ అఫ్సర్, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి పేరు షేక్ ఘకూర్

అనే నలుగురు ముద్దాయిలను 17.12.2025 తేదీన సాయంత్రం సుమారు 6.00 గంటలకు నడిగడ్డ వీధి వెనుక వైపు ఉన్న వెంచర్ ఏ పిచ్ సమీపంలో అరెస్టు చేయడం జరిగింది.

విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, 15.12.2025 తేదీన సాయంత్రం సుమారు 5.00 గంటల సమయంలో కిజర్ మసీదు సమీపంలో షేక్ సొహైల్, షేక్ వసీం ఏ దుమ్ముగాడు మరియు షేక్ అఫ్సర్ లు కలిసి షేక్ రేహాన్ అనే వ్యక్తితో గొడవ పడుతుండగా, ఫిర్యాదుదారు కటికే ఆసిఫ్ వారిని విడిపించడానికి జోక్యం చేసుకున్నాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న నిందితులు నలుగురు, 16.12.2025 తేదీన రాత్రి నడిగడ్డలోని పబ్లిక్ లెట్రిన్ల సమీపంలో ఆసిఫ్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో అతనిపై దాడి చేసి, చేతులు కాళ్లతో కొట్టి, షేక్ వసీం ఏ దుమ్ముగాడు పగిలిన బీర్ సీసా ముక్కతో ఆసిఫ్‌ను పొడిచి రక్త గాయాలు కలుగజేశారు.

ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్ల మరియు పగిలిన బీర్ సీసా ముక్కను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచడం జరిగింది.

# ఆన్‌లైన్ టికెట్ల జారీ సమీక్ష

పల్లె వెలుగు శ్రీశైలం...

భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం అమలు చేస్తున్న ఆన్‌లైన్ విధానాన్ని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షించారు. అన్ని శాఖల అధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అతిశీఘ్రదర్శనం రూ. 300ల , శీఘ్రదర్శనం రూ. 150/-ల టికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

అలాగే శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకం, ఆర్జిత సామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 14 ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటికెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు.

అదేవిధంగా వసతిని కూడా ముందస్తుగా ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ఇందుకోసం భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ %ష్ష్ష.ఖజ్‌ఎవిజాశ్రీవం.ఖజా.ప్రశీజ.అఅ% లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ %ష్ష్ష.ఒశీఅయిఅశ్రీఖ౧వబుర్హ్మఖఖ౧.శీతీస్త్ర% ల ను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 ద్వారా కూడా 14 సేవలను అందుబాటులో ఉన్నాయని, శ్రీస్వామి వారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను మరియు ఆర్జితసేవాటికెట్లను పొందవచ్చునని అన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి కూడా ఈ విషయమై భక్తులలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. దీనివలన భక్తులందరు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానంలో వసతిని పొంది



సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనాన్ని చేసుకునే వీలుకలుగుతుందన్నారు.

ఉద్యోగులందరు కూడా ఆన్‌లైన్ టికెట్ వివరాలను, చరవాణిలో స్టేటస్‌గా ఉంచాలన్నారు. దీనివలన విస్తృత ప్రచారం లభిస్తుందన్నారు.

అదేవిధంగా ఆన్‌లైన్ వివరాలను దేవస్థానంలో స్వచ్ఛందసేవలు అందించే శివసేవకులకు కూడా తెలియజెప్పాలన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ భక్తులు ఆన్‌లైన్ నందు టికెట్ బుక్ చేసుకున్నవారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

కాగా భక్తులలో కల్పించేందుకు ఇప్పటికే పలుచోట్ల ఆన్‌లైన్ విధానాన్ని క్యూ.ఆర్.కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని చెబుతూ మరిన్ని బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రచార మరియు ఇంజనీరింగ్ విభాగాలను ఆదేశించారు.

క్షేత్ర పవిత్రతను కాపాడే చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలని ముఖ్య భద్రతా అధికారిని ఆదేశించారు.

దేవస్థానం టోల్‌గేట్ వద్ద కట్టుదిట్టంగా తనిఖీలను నిర్వహించాలని ముఖ్యభద్రతాధికారిని ఆదేశించారు.

అదేవిధంగా సాధారణ రోజులలో కూడా ఆన్‌లైన్ టికెట్ల సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియోగించుకోవాలని, అన్నీ ఆర్జితసేవలను మరియు శ్రీస్వామివారి స్పర్శదర్శన టికెట్లను ఆన్‌లైన్ ద్వారా వినియోగించుకోవాలన్నారు.

కాగా ఆర్జితసేవా కర్తలు మరియు స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన వారు విధిగా ఆన్‌లైన్ ద్వారా పొందిన టిక్కెట్ ప్రింట్ కాపీని (హార్డ్‌కాపీని)



మరియు ఆధార్‌కార్డు నకలును తమవెంట తెచ్చుకోవలసివుంటుంది.

ఆన్‌లైన్ ద్వారా పొందిన ఆయా టిక్కెట్లను స్కానింగ్ జరిపిన తదుపరి మాత్రమే ఆర్జితసేవాకర్తలను మరియు స్పర్శదర్శనం టిక్కెట్లు పొందిన వారిని అనుమతించడం జరుగుతుంది.

కాబట్టి భక్తులు టిక్కెట్టు / ప్రింటు కాపీని మరియు ఆధార్ కార్డ్ ప్రతిని ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవలసి ఉంటుందన్నారు.

కాగా సామాన్య భక్తుల సర్వదర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను ఆర్జితసేవలు నిర్దిష్టవేళలలో జరిపించబడుతున్నాయన్నారు.

అదేవిధంగా శ్రీ స్వామివారి స్పర్శదర్శనం కూడా నిర్దిష్ట వేళల్లోనే కల్పించబడుతుంది.

కాబట్టి ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందిన ఆర్జితసేవాకర్తలకు టిక్కెట్ పై సూచించిన సమయములో మాత్రమే ఆయా ఆర్జితసేవలు జరిపించబడుతాయని పేర్కొన్నారు. సేవాకర్తలు వారిసేవా సమయం కంటే కనీసం 15 నిమిషాలు ముందుగా ఆర్జితసేవా క్యూలైన్ ప్రవేశద్వారం వద్ద రిపోర్టు చేయవలసి వుంటుందన్నారు.

అదేవిధంగా స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన భక్తులకు కూడా టిక్కెట్టుపై పొందుపర్చబడిన సమయములో మాత్రమే స్పర్శదర్శనం కల్పించబడుతుందన్నారు.

భక్తులందరు కూడా దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను వీలైనంత ఎక్కువగా నియోగించుకోవాలని కార్యనిర్వహణాధికారి భక్తులకు సూచించారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి

మహానంది, పల్లె వెలుగు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పోదుపు లక్ష్మి భవనంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఎంలు, కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ.. ఈ సర్వే జనవరి 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ కుటుంబం ఉపాధి వివరాలతో పాటు, ఆస్తులు, ఆధార్ నెంబర్లు, సామాజిక మ్యాపింగ్ డేటాను సేకరించాల్సింది ఉంటుందన్నారు.



## 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బలిజ సంఘం నాయకులు.



– సత్రం అభివృద్ధికి కృషి చేస్తా పత్రిక
– ?ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు..

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 17 పల్లె వెలుగు :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం 2026 సంవత్సర క్యాలెండర్ ను అహోబిలంలోని నరసింహ స్వామి సన్నిధిలో సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ ఆదేశాల మేరకు బలిజ సంఘం నాయకులు క్యాలెండర్ ను విడుదల చేశారు. ముందుగా ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు మాట్లాడుతూ అహోబిలం ఆలయం, సత్రం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు సత్రం లో కల్పిస్తామన్నారు. నూతన క్యాలెండర్ ను బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి



**మహానంది, పల్లె వెలుగు**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పోదుపు లక్ష్మి భవనంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఎంలు, కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ.. ఈ సర్వే జనవరి 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ కుటుంబం ఉపాధి వివరాలతో పాటు, ఆస్తులు, ఆధార్ నెంబర్లు, సామాజిక మ్యాపింగ్ డేటాను సేకరించాల్సింది ఉంటుందన్నారు.

## విలేకరి వెంకటేష్ తల్లి గాజుల వరలక్ష్మి అనారోగ్యంతో మృతి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 17**

రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి, గాజుల వరలక్ష్మి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుట్టా రంగయ్య, వడ్డే పెద్దరంగన్న, దారాల శ్రీను, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.భగవంతుడు ఆత్మకు శాంతిని ప్రసాదించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని ప్రార్థించారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 17**

ఎమ్మిగనూరు మండలంలో వివిధ గ్రామాల్లో గుడికల్ మరియు కలుగొట్ల రైతు సేవ కేంద్రంలో నిర్వహించడం అనేది ఇందులో భాగంగా గుడికల్ గ్రామంలో గోరంట్ల అనే రైతు ఆలుగడ్డ వేసిన పొలాన్ని సందర్శించి ఆ రైతు అనుభవాలను తీసుకోవడమైనది రైతు చెప్పిన విధంగా దాదాపుగా ఒక ఎకరాకు 4 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుంది దాదాపుగా 80 నుంచి 100 పీతాల్లో పంట పరిపత్వానికి వచ్చినప్పుడు దిగుబడి వస్తుంది మనము ఒక కిలో 10 రూపాయలు ఉంటే క్వింటాలు 1000 రూపాయలు అనగా

1 లక్ష రూపాయలు వస్తుంది 40000/– ఖర్చులుపోను ఒక ఎకరాకు 60000/– రూపాయలు వస్తుంది.

అలాగే ఈ రబీ సీజన్లో మినుముల పంట సాగు చేశారు. ఈ పంటకు నల్ల జీడ ఆశించడం గమనించడమైనది. దీనివల్ల ఆకులు కుచించుకోనిపోయి చిన్నవిగా మారిపోతాయి. ఈ నల్ల జీడ నివారణకు ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని, అలాగే ఈ మందు ద్రావణంలో 0.5 మిల్లీ లీటర్లు జిగురు ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. అలాగే తెల్ల దోమ వల్ల ఆకుముడుత గమనించడమైనది. ఈ ఆకు ముడుత నివారణకు డైఫిన్ థు రియాన్ 1.5







గ్రాములు ఒక లీటర్ ని కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గూడు మరియు తెల్ల దోమ నివారణకు డైఫిన్ థురియాన్ మరియు బైఫెన్



థురియాన్ 1.25 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి..ఖాద్రి ,నరసింహుడు ,రసూల్ ఏ ఈ ఓ లు వి ఏ ఏ హిమబిందు , రైతులు పాల్గొన్నారు.

## వైసిపి సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి వాక్యాలను ఖండించిన: బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్

**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 17:**

మండలకేంద్రంయైన నందవరంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్ మాట్లాడుతూ నిన్నటిరోజు అదోని జిల్లా సాదన కమిటి చేస్తున్న రిలేనిరాహారదీక్షకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ఎమ్మిగనూరు అసెంబ్లి వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి బిజెపి పార్టీ మరియు కూటమి ప్రభుత్వం గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. అదోని జిల్లా ఏర్పాటుకోసం గతంలో అసెంబ్లీలో గళం విప్పినది ప్రస్తుతం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న జేఏసీ కి పూర్తి మద్దతు తెలిపింది స్థానిక బిజెపి ఆదోని పార్థసారధి అలాగే మా నాయకుడైనటువంటి బిజెపి జిల్లా అద్యక్షులు రామకృష్ణ ఎమ్మిగనూరులో రిలేనిరాహారదీక్షచేస్తున్న అదోని జిల్లా సాధనకమిటీకి కూడా పూర్తిగా మద్దతు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ ఎమ్మిగనూరు అసెంబ్లీ బిజెపి పార్టి నాయకులు.

ఈ విషయం తెలియకుండా రాజారెడ్డి తొందరపడి బిజెపి పార్టి గురించి మాట్లాడటం అలాగే కూటమి ప్రభుత్వం అదోని జిల్లా



ఏర్పాటుకోసం పోరాడుచున్న వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని మాట్లాడటం హస్యాస్పదం. అయ్యా రాజీవ్ రెడ్డి మా బిజెపి పార్టి గురించి మీ అధినాయకులు అయినంటువంటి వైసిపి పార్టీ వ్యవస్తాపకులు జగన్మోహన్ రెడ్డి కూడా పల్లెత్తు మాట మాట్లాడరు. మీరు కొత్తగా రాజకీయంలో వచ్చారు కాబట్టి మీకు బిజెపి పార్టి గురించి సరైన అవగాహన లేదు కాబట్టే మీరు అనవసరమైన నిందలు వేస్తున్నారు, అలాగే ఎప్పటికయినా అదోని జిల్లాగా ఎర్పాటు చేసేది అందుకు కృషిచేసేది కూడా కూటమి ప్రభుత్వమే అని మీరు తెలుసుకొంటే మంచిది. ఇదే వైసిపి ప్రభుత్వం గతంలో అదికారంలో ఉన్నప్పుడు అదోని జిల్లాగా ఎర్పాటు చేయాలనే ఆలోచన అప్పుడు మీ జగన్మోహన్ రెడ్డికి కలగలేదాఅంధ్రప్రదేశ్ ప్రజల సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ అయినటువంటి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రువర్యులు నారా చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడం చూస్తూంటే ఓర్చుకోలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నది మీరు మీ వైసిపి పార్టి కాదా? అదోని జిల్లా సాధన కోసం మేముకూడా మద్దతు తెలుపుచున్నామని అదోని డివిజన్ ప్రాంతవాసులమీద సవతిప్రేమ చూపిస్తే ప్రజలు మీ వైసిపి పార్టిని ఎప్పటికి నమ్మరు రాజారెడ్డి

మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి గతంలో ఒక్కసారి మా పార్టిని గెలిపించండి అని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ధి కూడా రాష్ట్రంలో చేసిన దాఖలాలు లేవండి రాజారెడ్డి

ఒక్కటిమాత్రం తెలుసుకొండి అదోని జిల్లాగా ఏర్పాటు చెయ్యడానికి బిజెపి, టిడిపి మరియు జనసేన పార్టీలు కలసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని గుర్తుపెట్టుకొండి. వారు మాట్లాడారు

## పర్లపాడు పంచాయతీ నిధుల అన్యాక్రాంతం పై విచారణ చేపట్టాలి....

**విధులను దుర్వినియోగం చేసిన పంచాయతీ సెక్రెటరీ జాషువాను విధుల నుండి తొలగించాలి...**

**గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా నిధులు దుర్వినియోగం...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...**

**కడప జిల్లా బ్యూరో డిసెంబర్ 17 పల్లె వెలుగు**

స్థానిక కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయం నందు డిస్ట్రిక్ట్ పంచాయతీ కార్యాలయంలో డిస్టిక్ పంచాయతీ అధికారి (%ఖూా%)రాజ్యలక్ష్మి గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జగన్, లింగమయ్య మాట్లాడుతూ, పర్లపాడు గ్రామ పంచాయతీకి 2024–25, 2025–26 సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 15




ఫైనాన్స్ నిధులు దాదాపు 23 లక్షల రూపాయలు వచ్చిందని ఆ నిధులను ఎటువంటి అభివృద్ధి సంబంధించి మురికి కాలువలు కానీ సీసీ రోడ్స్ నిర్మాణం గానీ స్మశానానికి సంబంధించి వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా అడ్డదారిలో సర్పంచ్ భర్త అకౌంట్లో అన్ని వర్క్ కోడ్ లతో సంబంధించి నిధులను బదిలీ చేశారని, వీరు ఎంతసేపు డ్రింకింగ్ వాటర్ పర్పస్, స్ట్రీట్ లైట్ పర్పస్, శానిటేషన్ పర్పస్ క్లాప్ మిత్ర శాలరీస్ అని చెబుతూ దొంగ లెక్కలు రాసుకొని ఈ రెండు సంవత్సరాల్లో లక్షల రూపాయలను అన్యాక్రాంతం చేశారని, గ్రామంలో ఎక్కడే గాని సైడ్ కాలువలు పూడిక తీయలే, స్ట్రీట్ లైట్ ఎప్పుడో 2018 స్ట్రీట్ లైట్ ఇంకా ఉన్నాయి అని వారు విమర్శించారు, డ్రింకింగ్ వాటర్ సంబంధించి ఎప్పుడో సంవత్సరానికి రెండుసార్లు రిపేరు వస్తే ప్రతి మూడు నెలలకు ఒకసారి డ్రింకింగ్ వాటర్ కు సంబంధించి రిపేర్లు చేశామని నిధులను డ్రా చేయడం జరిగిందని వారు విమర్శించారు, ఎస్సీ కాలనీలో సంబంధించి కొన్ని చోట్ల ఎటువంటి సిసి రోడ్లు ఇప్పటికీ లేవు వీటన్నిటికీ ఎటువంటి ఒక రూపాయి ఖర్చు చేయకుండా వచ్చిన నిధులను విచ్చలవిడిగా డ్రా చేసి లక్షల రూపాయల దోచుకున్నారని దీనిపైన పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రతి ఒక్క రూపాయికి లెక్క తేల్చే విధంగా చర్యలు తీసుకొని నిధులను అన్యాక్రాంతం చేసిన పంచాయతీ సెక్రెటరీ తక్షణమే విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం..

## ప్రమాద నివారణకు మొక్కల తొలగింపు.



**వెల్దండ డిసెంబర్ 17 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయితీలో నూతన పాలకవర్గం ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి,కానుగుల యాదయ్య ల ఆధ్వర్యంలో రోడ్డు కిరువైపులా ప్రమాద భరితంగా పెరిగిన చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగుల యాదయ్య, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, విజేందర్ రెడ్డి, అంజయ్య, భోజాచారి, వార్డు సభ్యులు శిరీష శ్రీనివాస్ చారి, వెంకటేష్, యువ నాయకులు పకాడి. రామాంజనేయులు, కొమ్ము రవి, చొప్పరి శంకరయ్య, ఉప్పు వెంకట్ రావు, వినోద్ కుమార్, పోలే. రంగయ్య, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోకారం సర్పంచ్ గా 82 ఏళ్ల పరశరాములు విజయం.

**చారగొండ, డిసెంబర్ 17 పల్లె వెలుగు దినపత్రిక:**



చారగొండ మండల పరిధిలోని గోకారం సర్పంచ్ ఎన్నికల్లో అరుదైన విజయం నమోదైంది. పంజుగుల పరుశు రాములు (82) సంవత్సరాల వయసు కలిగిన రాజకీయ కురువృద్ధుడు విజయం సాధించారు. మూడో విడతలో భాగంగా బీఆర్ఎస్, బీజేపీ, పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసి, ప్రత్యర్థి పై 50 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.గతంలో ఐదేళ్లు సర్పంచ్ గా సేవలందించారు.సుమారు 30 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొంటూ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు.వయసు పెరిగినా ఆయనలో సేవాసంకల్పం తగ్గలేదని నిరూపించారు . సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు సర్పంచ్ గా గెలవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయస్థానం ఆదేశాలు పాటించి న్యాయం చేయండి.

సిరివెళ్ల (పల్లె వెలుగు)



సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన జి. దస్తగిరి అను రైతు న్యాయస్థానం ఆదేశాల మేరకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం కోర్టు పరిధిలో ఉన్నటువంటి పొలంలో ఒకరు ధాన్యం కోయగా మరొకరు ధాన్యం తరలించుకు వెళ్లిన సంఘటన కోటపాడు గ్రామంలో చోటు చేసుకున్నది. ఈ సందర్భంగా న్యాయస్థానం ఆదేశాలను తన వద్ద ఉన్నటువంటి బస్తాలను పరిశీలించి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు ఇతర శాఖలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కోటపాడు గ్రామంలోని 2012 నుండి 213 సర్వే నెంబర్లలో ఒక ఎకరా 55 సెంట్లు పొలం ఉన్నదని పొలాన్ని సాగు చేసి కోత కోసేందుకు 28 వేల రూపాయలు పెట్టుబడి అయినదని ధాన్యం తీసుకుపోవడంతో నష్టపోయానని అన్నారు. అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

# పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

**న్యూఢిల్లీ బ్యూరో**



పార్లమెంటు ఉభయ సభల్లో మూడు కీలక బిల్లులను కేంద్రం ఆమోదించింది. ఉపాధి హామీ చట్టం %-% 2005 సవరణ, వీబీ జీ రామ్ జీ బిల్లు, పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే శాంతి బిల్లులను బుధవారం ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే అధికార పక్షం ఆమోదింపజేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డీఐ) ను అనుమతిస్తూ బిల్లును ఆమోదించారు. ఈ బిల్లుల ఆమోద సమయంలో కేంద్రంపై నిరసన తెలుపుతూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. 'ఉపాధి' సవరణ బిల్లుపై కేంద్రం మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చకు ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లుతో గ్రామీణ ఉపాధి రంగం కుదేలవుతుందని, వలసలు పెరిగి గ్రామీణాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని విమర్శించారు. వీటితో పాటు రాష్ట్రాలపై అదనపు భారం కూడా పడుతుందని నొక్కి చెప్పారు.

ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ), సెలక్ట్ కమిటీలకు పంపాలని వారు డిమాండ్ చేశారు. పౌర అణుశక్తి బిల్లుపై ఆ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ చర్చకు ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఈ రంగం ప్రయివేటు గుత్తాధిపత్యానికి వెళ్తుందని, అదానీ, అంబానీ, టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు లాభం, జాతీయ భద్రకు ముప్పు వాటిల్లుతుందని ధ్వజమెత్తాయి. ఈ బిల్లును కూడా జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్ను తిరస్కరించిన కేంద్రం, తనకున్న సంఖ్యా బలంతో ఏకపక్షంగా ఆమోదించుకుంది.

మరో వైపు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్డీఐలను అనుమతిస్తూ బిల్లును చర్చకు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు దేశ బీమా రంగాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, ఈ రంగంపై విదేశీ శక్తుల ఆధిపత్యం పెరుగుతుందని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలగడంతో పాటు ఎల్ఐసీ వంటి కోట్లాది మంది పాలసీదారులున్న సంస్థలపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వాడుకలో లేని 71 చట్టాల రద్దు లేదా సవరణకు సంబంధించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగానే మిగిలిన బిల్లుల తరహాలోనే ఆమోదించుకున్నారు. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు చేసిన డిమాండ్లను తిరస్కరిస్తూనే కేంద్రం ఏకపక్షంగా తన సంఖ్యా బలంతో బిల్లులను ఆమోదించుకుంది

# ఉపాధి చట్ట నిర్వీర్యాన్ని వ్యతిరేకిస్తున్నాం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. గ్రామీణ పేదలకు నష్టం చేకూర్చే కేంద్రం నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 18,19 తేదీల్లో గ్రామాల్లో, 20న మండల కేంద్రాల్లో నిరసనలు చేయాలనీ, ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు ప్రతులను దహనం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చింది. బుధవారం ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికిపైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరిగాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గారీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాల ని డిమాండ్ చేశారు.

# పొగమంచు.. మ్యాచ్ రద్దు

## టాస్ కూడా పడలేదు
## సాగని భారత్-దక్షిణాఫ్రికా నాలుగో టీ20
## బీసీసీఐకి ముందుచూపు లేదా?



**లఖ్‌నవూ:** వర్షం కారణంగా మ్యాచ్‌లు రద్దు కావడం క్రికెట్ అభిమానులకు పరిచయమే. అయితే, మంచు కమ్మేయడంతో ఓ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ రద్దు కావడమనే అరుదైన ఘటన భారత్‌లో చోటు చేసుకొంది. ఇక్కడ దట్టమైన పొగమంచుతో భారత్, దక్షిణాఫ్రికాల మధ్య బుధవారం జరగాల్సిన నాలుగో టీ20 రద్దయింది. మ్యాచ్‌లో ఒక్క బంతి కూడా పడలేదు. మైదానాన్ని పూర్తిగా మంచు కమ్మేయడంతో ఎదురున ఉన్న వారు స్పష్టంగా కనిపించడమే గగనమైంది. దీంతో టాస్ కూడా వేయలేక పోయారు. రెండున్నర గంటలకు పైగా వేచిచూసిన అంపైర్లు ఈ మధ్యలో ఆరుసార్లు విజిబులిటీని పరిక్షించారు. ఇక, చివరగా రాత్రి 9.25 గంటలకు మరోసారి స్టేడియంలో కలియదిరిగారు. కానీ ఫలితం లేకపోవడంతో, మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. మ్యాచ్ జరిగే అవకాశాలు లేవని ముందుగానే అర్థం కావడంతో చాలామంది ప్రేక్షకులు నెమ్మదిగా మైదాన్ని వీడారు. రద్దు ప్రకటన వచ్చే సమయానికి కొద్ది మంది మాత్రమే స్టాండ్స్‌లో కనిపించారు. దక్షిణాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యం టీమిండియా సిరీస్ గెలుస్తుందా? లేక సౌతాఫ్రికా సమం చేస్తుందా? అనేది శుక్రవారం అహ్మదాబాద్‌లో జరిగే ఐదో, ఆఖరి టీ20లో తేలనుంది.

### వేళ్లన్నీ బీసీసీఐ వైపే..

శీతాకాలంలో వాతావరణ పరిస్థితులను అంచనావేయకుండా బీసీసీఐ ఉత్తర భారతంలో మ్యాచ్‌లను షెడ్యూల్ చేయడం విమర్శలకు దారి తీసింది. లఖ్‌నవూ, న్యూ చండీగఢ్, ధర్మశాలలో ఈ రోజుల్లో చలి తీవ్రంగా ఉంటుంది. బుధవారం లఖ్‌నవూలో గాలి నాణ్యత కూడా ప్రమాదకర స్థాయికి పడిపోయింది. భారత జట్టు వామప్ చేసేటప్పుడు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మాస్క్ ధరించి కనిపించాడు. దీంతో ఆటగాళ్ల ఆరోగ్యం విషయంలో బోర్డుకు ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే, రొటేషన్ పాలసీని అనుసరిస్తున్న బీసీసీఐ ఈ వేదికలను ఖరారు చేసింది. కానీ, వాతావరణం గురించి ఏమాత్రం ఆలోచించలేదు. న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి జరిగే వైట్‌బాల్ సిరీస్‌లకు పశ్చిమ, దక్షిణ భారతంలోని వడోదర, రాజ్‌కోట్, ఇండోర్, నాగ్‌పూర్, విశాఖపట్నం, తిరువనంతపురాన్ని వేదికలుగా ఎంపిక చేశారు. కానీ, వీటిని ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లకు ఎంపిక చేస్తే తాజా సిరీస్ సజావుగా సాగేదన్న కామెంట్లు వినిపిస్తున్నాయి. రొటేషన్ పాలసీకి న్యాయం చేసినట్టు ఉండేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ధర్మశాలలోని తీవ్ర చలికి తాను ఎంతో ఇబ్బందిపడినట్టు స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చెప్పాడు. ఈ నేపథ్యంలో బోర్డు ఆపరేషన్స్ టీమ్ పనితీరుపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాతావరణాన్ని గమనించి మ్యాచ్‌ను కొన్ని గంటల ముందు నిర్వహించేలా ప్లాన్-బిని సిద్ధం చేసి ఉంటే కొంతలో కొంత మెరుగ్గా ఉండేదని అభిప్రాయం వినవస్తోంది.

## కోచ్ జువాన్‌తో అల్కారజ్ కటీఫ్

వాషింగ్టన్: ప్రపంచ టెన్నిస్ నెంబర్‌వన్ ఆటగాడు కార్లోస్ అల్కారజ్.. సుదీర్ఘకాలంగా తనకు కోచ్‌గా వ్యవహరిస్తున్న 45 ఏళ్ల జువాన్ కార్లోస్ ఫెరెరోకు గుడ్‌బై చెప్పాడు. ఈ విషయాన్ని అల్కారజ్ బుధవారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. స్పెయిన్ మాజీ ఆటగాడైన జువాన్.. అల్కారజ్‌కు 15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అతని గురువుగా చేరాడు. చిరుప్రాయం నుంచే అల్కారజ్‌ను అద్భుత ఆటగాడిగా తీర్చిదిద్దడంలో జువాన్‌ది కీలకపాత్ర. జువాన్ హయాంలోనే అల్కారజ్ 6 గ్రాండ్‌స్లామ్స్ సాధించాడు. 24 టూర్ స్థాయి టైటిళ్లు నెగ్గాడు. అంతేకాదు.. 19 ఏళ్ల వయసులోనే వరల్డ్ నెంబర్‌వన్‌గా నిలిచి ఈ ఘనత అందుకున్న తొలి ఆటగాడిగా రికార్డుకెక్కాడు.

## భారత ఫుట్‌బాల్‌కు ఉజ్వల భవిష్యత్ మెస్సీ

**న్యూఢిల్లీ:** భారత్‌లో ఫుట్‌బాల్‌కు మెరుగైన ఉజ్వల భవిష్యత్ ఉందని సాకర్ దిగ్గజం లియోనెల్ మెస్సీ అన్నాడు. మూడు రోజుల తన పర్యటనలో భారతీయులు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో రుణపడి ఉన్నానని చెప్పాడు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గల వంతారా వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించేందుకు తన భారత పర్యటనను మెస్సీ ఒకరోజు పొడిగించుకున్నాడు. దాంతో అతడు బుధవారం ఇటలీలోని మియామీకి బయలు దేరాడు. 'రాబోయే కాలంలో భారత్‌లో ఫుట్‌బాల్ ఇంకా మెరుగవుతుంది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లలో నా పర్యటన అద్భుతంగా సాగింది. సచిన్‌తోపాటు యువ ఫుట్‌బాలర్లను కలవడం ఆనందంగా ఉంది. భారతీయుల ఆతిథ్యం నన్ను కట్టిపడేసింది. నా పర్యటన ఆసాంతం ప్రజలు ఎంతో ప్రేమాభిమానాలు కనబరిచారు' అని మెస్సీ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.



# నంద్యాల జిల్లాకు స్వయం ప్రతిపత్తి హోదా

- నియామకాలు, బదిలీలు జిల్లా పరిధిలోనే
- కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- జిల్లా స్వయం పరిపాలనలో ముందడుగు

నంద్యాల రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిపోయింది. వైసీపీ హయాంలో నంద్యాల జిల్లాగా ఏర్పడింది. 26 జిల్లాల ఆధారంగా కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ 1975 ప్రకారం ఉన్న జోనల్ నిబంధనలను కేంద్రం సవరించింది. ప్రత్యక్ష నియామకాల్లో స్థానికత కేడర్, జోనల్, మల్టీ జోన్లపై స్పష్టతనిస్తూ గెజిట్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. 7 సంవత్సరాలు ఒకేచోట చదివిన ప్రాంతాన్ని స్థానికంగా పరిగణలోకి తీసుకుంటారు.

**వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

**జోన్6:** నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్య సాయి జిల్లాలు. గా ఏర్పడ్డాయి.
అన్ని డిపార్ట్మెంట్ ఉద్యోగులను ఉమ్మడి జిల్లా కు, విడిపోయిన జిల్లాకు పోస్టులుకు విభజిస్తారు.
ఇకమీదట జిల్లాల వారీగా ఉద్యోగ నియామకాలు జరుగుతాయన్నారు.
ఉద్యోగులు పునర్విభజన తర్వాత వారి సొంత జిల్లాగా భావించిన ఆ జిల్లాలో మాత్రమే తర్వాత బదిలీలకు అర్హులు అవుతారు.

**నంద్యాల జిల్లా స్వరూపం...**

ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల జిల్లా పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టడం విశేషం.నంద్యాల జిల్లాలో 29 మండలాలు ఉన్నాయి. 489 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో మేజర్ గ్రామపంచాయతీలు 27 ఉన్నాయి. జిల్లాలో కేసీ కెనాల్ మైనర్ ఇరిగేషన్ కుందూ నది తెలుగుగంగ శ్రీశైలం ప్రాజెక్టు వంటి జలాశయాలు ఉన్నాయి. జిల్లా అంతా ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. జిల్లాలో శ్రీశైలం మహానంది యాగంటి అహోబిలం ఓంకారం మద్దిలేటి స్వామి వంటి పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. జిల్లాలో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కూడా ఉంది. పారిశ్రామికంగా ప్రగతి అభివృద్ధి చెందుతుంది. జిల్లాలో సుమారు 32 లక్షల ఎకరాలలో పంట సాగుతుంది. జిల్లాకు స్వయం ప్రతిపత్తి రావడంతో పారిశ్రామికంగా కూడా అభివృద్ధి కి శ్రీకారం చుట్టనుంది.




# అంగన్వాడీలకు 5జీ స్మార్ట్ ఫోన్‌లు

## మెరుగైన సేవల కోసం ప్రభుత్వం నిర్ణయం

**నందిగామ,** నందిగామ పట్టణం కాకాని నగర్ లో బుధవారం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. సౌమ్య మాట్లాడుతూ, అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు. ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్‌ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని చెప్పారు.

**అంగన్వాడీ కేంద్రాల కర్యక్రమం..**

అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని, దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆమె వివరించారు. బాలల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీ భార్గవి, శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఫైనల్ ఫైట్... ప్రశాంతం..!

- చలి తీవ్రతలోనూ ఓటెత్తిన పల్లె జనం..
- ఆసిఫాబాద్ జిల్లాలో 80.83 శాతం పోలింగ్..
- నిర్మల్ లో 82.02 %..
- ఆదిలాబాద్ జిల్లాలో 77.95%..
- మంచిర్యాలలో 65 % ఓటింగ్..
- ముగిసిన పంచాయతీ ఘట్టం.. ఊపిరి పీల్చుకున్న అధికార ఘనం..

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో చివరి విడత పంచాయతీ ఎన్నికల కీలక ఘట్టం ప్రశాంతంగా మూసింది. సింగిల్ డిజిట్ చలి తీవ్రతను లెక్కచేయకుండా పల్లె ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకుని చైతన్యం చాటి చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ పరిధిలోని 446 గ్రామపంచాయతీలు, 2,725 వార్డు స్థానాలకు ఈరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. చివరి విడతలోనూ 45 గ్రామపంచాయతీల సర్పంచులను ఇదివరకే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అక్షరాస్యతలో వెనుకంజ ఉన్న పల్లె ఓటర్లు , ముఖ్యంగా వృద్ధులు, మహిళలు పోలింగ్ కేంద్రాలకు స్వచ్ఛందంగా తరలివచ్చి పవిత్రమైన ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు.

- ఆదిలాబాద్ జిల్లాలో 6 మండలాల్లో 121 గ్రామపంచాయతీలకు ఎన్నిక జరగగా, పోలింగ్ ముగిసే సమయానికి 77.95 శాతం ఓటింగ్ జరగడం విశేషం. మొత్తం 1,24,880 ఓటర్లకు గాను, 97,350 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.
- మావోయిస్టు ఇలాకాలో పెరిగిన ఓటింగ్ శాతం..!
- ఏజెన్సీ గ్రామాలు అధికంగా ఉన్న కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఈసారి ఓటర్ల చైతన్యం వెల్లి వెరిసింది. ఈ జిల్లాలో 16 మంది నక్సలైట్లు నిన్ననే పోలీసుల అదుపులో చిక్కి అలజడి నెలకొంది. భారీ ఎత్తున పోలీస్ బలగాలను రంగంలోకి దించారు. ఈ జిల్లాలోని 4మండలాల్లో 108 పంచాయతీలకు ఎన్నిక జరగగా 80.83 శాతం పోలింగ్ జరిగింది. ఈ జిల్లాలోని రెబ్బెన మండలంలో 83.08 శాతం, తిర్యాని మండలంలో 78.73%, ఓటింగ్ జరగడం రికార్డుగా చెప్పవచ్చు.
- మంచిర్యాల జిల్లాలో 65%..
- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ప్రాతినిధ్యం వహించే మంచిర్యాల జిల్లాలో రసవత్తర పంచాయతీ ఎన్నికల ఘట్టం ముగిసింది. మంచిర్యాల జిల్లాలోని భీమారం, చెన్నూర్, జైపూర్,కోటపల్లి , మందమర్రి మండలాల్లో 102 పంచాయతీలకు చివరి విడత పోలింగ్ జరిగింది. ఈ జిల్లాలో 65 శాతం అతి తక్కువగా పోలింగ్ జరగడం గమనారం.
- ఇక నిర్మల్ జిల్లాలోని 5 మండలాలలో 133 గ్రామ పంచాయతీలకు 82.02% పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినయ్ కుబీర్, బైంసా తిమ్మాపూర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.
- . ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా, ట్రైనీ కలెక్టర్ సలోని గుడిహత్నూర్ మండలం మన్నూరు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. మారుమూల సమస్య ఆత్మక గ్రామాల పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ఆన్లైన్ ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ జిల్లాలో 77.95% ఓటింగ్ జరిగింది. మాజీ ఎంపీ, రాజు గోండు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు కుటుంబ సభ్యులతో కలిసి మారుమూల ఘనపూర్ పంచాయతీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.
- ఎస్పీ అఖిల్ మహాజన్ గుడిహత్నూర్, తలమడుగు మండలలోని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అడుగడుగునా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మోడీ దార్శనికతకు అత్యున్నత పురస్కారం

- 'ది గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డ్
- భారత ప్రజలకు అంకితమిచ్చిన ప్రధాని

**న్యూ ఢిల్లీ,** :ప్రధాని నరేంద్ర మోడీకి మరో అంతర్జాతీయ గౌరవం దక్కింది. ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' వరించింది. అడిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీ ప్రధాని మోడీకి ఈ పురస్కారాన్ని అందజేశారు. భారతదేశంఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చేసిన అసాధారణ కృషికి, ప్రపంచ రాజనీతిజ్ఞుడిగా దార్శనిక నాయకత్వానికి గాను మోడీకి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. అయితే ఈ అవార్డును అందుకున్న మొదటి ప్రపంచ దేశాధినేత, ప్రభుత్వాధినేత ప్రధానమంత్రి మోడీ కావడం విశేషం. దీనిపై తన ఎక్స్‌లో స్పందించిన మోడీ ఇథియోపియాకు చెందిన 'గ్రేట్ హానర్ నిషాన్' అవార్డును ప్రదానం చేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. దీనిని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేస్తున్నాను" అని పోస్ట్ చేశారు.



**అరుదైన గౌరవంగా భావిస్తున్నా..**

ప్రపంచంలోని అత్యంత ప్రాచీన నాగరికతలలో ఒకటైన ఈ అవార్డును స్వీకరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని, తాను దానిని లోతైన వినయం, కృతజ్ఞతతో స్వీకరించానని పేర్కొన్నారు. ఈ గౌరవానికి ప్రధాని అబియ్, ఇథియోపియా ప్రజలకు మోడీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి అబియ్ నాయకత్వాన్ని, జాతీయ ఐక్యత, స్థిరత్వం, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆయన చేస్తున్న చొరవను మోడీ ప్రశంసించారు. జాతి నిర్మాణంలో జ్ఞానం ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఇథియోపియా పురోగతి, అభివృద్ధికి తోడ్పడటం ఒక శతాబ్దానికి పైగా భారతీయ ఉపాధ్యాయులకు లభించిన గౌరవమని అన్నారు. యుగయుగాలుగా ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకున్న భారతీయులు, ఇథియోపియన్లందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు మోడీ తెలిపారు

# కేన్సర్ బాధితులకు పునర్జన్మ

- రొమ్ము కేన్సర్ బాధితులకు సోనూసూద్ సాయం
- 500 కుటుంబాల్లో సంతోషం నింపిన రియల్ హీరో
- సమిష్టి కృషితోనే సాధ్యమైందని వెల్లడి



**ముంబయి,** :బాలీవుడ్ నటుడు, రియల్ హీరోగా పేరొందిన సోనూసూద్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. రొమ్ము కేన్సర్‌తో బాధపడుతున్న 500 మంది మహిళలకు చికిత్స చేయించారు. తన ఫౌండేషన్ ద్వారా ఈ చికిత్సలకు అయిన ఖర్చును భరించానని సోనూ సూద్ తెలిపారు. ఇది ప్రారంభమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని వివరించారు. మహిళలకు రొమ్ము కేన్సర్ పై అవగాహన కల్పించడంపైన మరింత దృష్టిసారించినట్లు సోనూ సూద్ పేర్కొన్నారు. 'రొమ్ము క్యాన్సర్ బాధిత మహిళలు 500 మందిని మేం కాపాడగలిగాం. శస్త్రచికిత్సతో వారందరికీ కొత్త జీవితం లభించింది. 500 కుటుంబాలలో ఆనందం నింపినందుకు సంతోషంగా ఉంది. సమష్టి కృషితోనే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయి' అని సోనూసూద్ తెలిపారు. కాగా, కరోనా సమయంలోనూ సోనూ సూద్ పలు దాతృత్వ కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను సొంత ఖర్చులతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి మరీ స్వస్థలాలకు పంపించి ఆయన రియల్ హీరో అనిపించుకున్నారు

# టారిఫ్‌లు, నాన్-టారిఫ్‌లు.. దేశాలకు వ్యూహాత్మక ఆయుధాలు

- అయితే భారత్ ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు వేయలేదు
- దేశీయ పరిశ్రమలు, ఉపాధిని కాపాడటమే లక్ష్యం
- ఇండియా ఎకానమిక్ కాన్ క్లేవ్ లో నిర్మలా సీతారామన్




**న్యూ ఢిల్లీ,** :ప్రస్తుతం గ్లోబల్ ట్రేడ్ ఫెయిర్ గానీ, ఫ్రీ గానీ లేదని... టారిఫ్‌లు, నాన్‌టారిఫ్ అడ్డంకులు ఆర్థిక సాధనాలుగా కాకుండా వ్యూహాత్మక ఆయుధాలుగా మారిపోయాయి అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ పేర్కొన్నారు. అయితే, భారత్ ఎప్పుడూ టారిఫ్‌లను ఆయుధాలుగా ఉపయోగించలేదని అంటూ దేశీయ పరిశ్రమలు, ఉపాధిని కాపాడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత వాణిజ్య ఆంక్షలు మరింత తీవ్రతరమైన క్రమంలో తాజా పరిస్థితిపై ఢిల్లీలో బుధవారం జరిగిన ఇండియా ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.




**మారుతున్న ప్రపంచ వాణిజ్య పరిస్థితుల్లో..**

అయితే, మారుతున్న ప్రపంచ వాణిజ్య పరిస్థితుల్లో భారత్ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హెచ్చరించారు. టారిఫ్‌లు, ఇతర చర్యల ద్వారా వాణిజ్యాన్ని ఆయుధంగా మార్చుతున్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ చర్చలు, రాజనీతితో ముందుకెళ్తుందని వెల్లడించారు. ఒకప్పుడు ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 25 శాతం భారత్ నుంచే వచ్చేదని .. అలాంటి స్థాయికి మళ్లీ చేరుకోవడమే మన టార్గెట్ కావాలని అన్నారు. ప్రస్తుత సవాళ్ల మధ్య భారత్ గ్లోబల్ వాణిజ్యంలో తన స్థానాన్ని తిరిగి సంపాదించుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని నమోదు చేస్తుందన్నారు. బడ్జెట్ పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ విషయంలో కేంద్రం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకెళ్తోందని నిర్మలా సీతారామన్ తెలిపారు .



# ఆస్కార్ షార్ట్‌లిస్ట్‌లో జాన్వీ కపూర్ చిత్రం

భారతీయ సినిమా మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ తెరకెక్కించిన హోమ్‌బౌండ్ చిత్రం 98వ ఆస్కార్ అవార్డుల్లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో షార్ట్ లిస్ట్ అయ్యింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఇది భారతీయ సినీ రంగానికి ఓ మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది.

తాజాగా ఆస్కార్స్ అకాడమీ 12 విభాగాల్లో పోటీపడుతున్న చిత్రాలను షార్ట్‌లిస్ట్ చేసింది. అందులో హోమ్‌బౌండ్ చిత్రం ఉండడంతో సినీ ప్రియులు చాలా సంబరపడుతున్నారు. వాస్తవానికి 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో 86 దేశాలు లేదా ప్రాంతాలకు చెందిన 86 చిత్రాలు పోటీ పడ్డాయి. వాటిలో మొదటిగా బెస్ట్ 15 చిత్రాలను షార్ట్ లిస్ట్ చేశారు. తరువాత వీటిని 5కు తగ్గించనున్నారు. తుది జాబితాను 2026 జనవరి 22న ప్రకటిస్తారు. వచ్చే ఏడాది మార్చి 15న లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్లో ఈ ఆస్కార్స్ వేడుక ఘనంగా జరగనుంది. సుమారు 200 దేశాల్లో దీన్ని ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో మన హోమ్‌బౌండ్ చిత్రానికి ఆస్కార్ రావాలని సినీ అభిమానులు కోరుకుంటున్నారు.

ఆనందంలో చిత్ర బృందం

తమ చిత్రం షార్ట్‌లిస్ట్ కావడంతో నిర్మాత కరణ్ జోహార్ హర్షం వ్యక్తం చేశారు. గత మే నెలలో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'అన్ సర్టెన్ రిగార్డ్' విభాగంలో ప్రీమియర్ అయ్యింది. అప్పటి నుంచి ఈ సినిమా ప్రయాణం అద్భుతంగా సాగుతోందని కరణ్ అన్నారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఆస్కార్ షార్ట్‌లిస్ట్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. "మేము షార్ట్‌లిస్ట్ అయ్యాం! టీమ్ హోమ్‌బౌండ్ గ్రేట్ జాబ్" అని రాసుకొచ్చారు. దర్శకుడు నీరజ్ ఘైవాన్‌ను 'స్టార్' అని సంబోధిస్తూ, ధర్మా ప్రొడక్షన్స్ ఫిల్మోగ్రఫీలో ఇదొక గర్వించదగిన చిత్రం అని అన్నారు.

## శ్రీలంకలో రష్మిక బ్యాచిలర్ పార్టీ..!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న, హీరో విజయ్ దేవరకొండ పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తలకు ఆమె తాజా ట్రిప్ మరింత బలాన్నిచ్చింది. ఇటీవల తన స్నేహితురాళ్లతో కలిసి శ్రీలంక వెళ్లిన రష్మిక, ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోగా అవి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఇది కచ్చితంగా విజయ్‌తో పెళ్లికి ముందు చేసుకుంటున్న బ్యాచిలరేట్ పార్టీ అని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు.

తన బిజీ షెడ్యూల్ నుంచి రెండు రోజుల విరామం తీసుకుని, తన గర్ల్ గ్యాంగ్‌తో కలిసి శ్రీలంకలోని ఓ అందమైన ప్రదేశానికి వెళ్లినట్టు రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో తెలిపింది. "ఎంత చిన్న ట్రిప్ అయినా సరే, అమ్మాయిలతో చేసే ప్రయాణాలే ఉత్తమమైనవి" అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చింది.

రష్మిక దీనిని ఓ సాధారణ ట్రిప్‌గా పేర్కొన్నప్పటికీ, అభిమానులు మాత్రం దీనికో ప్రత్యేక అర్థం తీశారు. ఆమె పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే కామెంట్ల సెక్షన్ నిండిపోయింది. "ఇది బ్యాచిలరేట్ పార్టీనా?" అని చాలామంది ప్రశ్నించగా, "విజయ్‌తో పెళ్లి ఎప్పుడు?" అంటూ మరికొందరు నిలదీశారు. "అబద్ధం చెప్పకు, ఇది నీ బ్యాచిలరేట్ పార్టీయే కదా" అంటూ కొందరు సరదాగా కామెంట్ చేశారు.

కొంతకాలంగా రష్మిక, విజయ్ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీటీవీ కథనం ప్రకారం, వీరి నిశ్చితార్థం ఈ ఏడాది అక్టోబర్ 3న జరగ్గా, 2026 ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్ వేదికగా వివాహం జరగనుందని సమాచారం. ఈ నేపథ్యంలోనే రష్మిక శ్రీలంక ట్రిప్‌పై ఈ స్థాయిలో చర్చ జరుగుతోంది.

## 15 ఏళ్లుగా ఆ సమస్యతో బాధపడుతున్నా: నాగార్జున

టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 66 ఏళ్ల వయస్సు లోనూ ఫిట్ గా కనిపించే ఆయన, గత 15 ఏళ్లుగా ఓ ఆరోగ్య సమస్యతో పోరాడుతున్నట్లు స్వయంగా వెల్లడించారు. తాను తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతున్నానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు.



ఇటీవల ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జున, మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. 'సుమారు 15 ఏళ్ల క్రితం నాకు మోకాలి నొప్పి మొదలైంది. అప్పటి నుంచి ఈ సమస్యతో బాధపడుతూనే ఉన్నాను. అయితే, ఇప్పటివరకు మోకాలి రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోలేదు. దాన్ని వీలైనంత వరకు వాయిదా వేయాలనే ప్రయత్నం చేస్తున్నాను' అని ఆయన స్పష్టం చేశారు.

మోకాలి నొప్పి నుంచి ఉపశమనం కోసం ల్యూబ్రికెంట్ ఫ్లూయిడ్స్, పీఆర్‌పీ (PRP) వంటి చికిత్సలు తీసుకున్నట్లు నాగార్జున తెలిపారు. "డాక్టర్ల సహాయంతో మోకాలి లోపల కణజాలం పునరుత్పత్తి అయ్యేలా చూసుకున్నాను. నొప్పి లేని రోజుల్లో కూడా ఉదయాన్నే మోకాలి కోసం ప్రత్యేకంగా రిహాబ్ చేసేవాడిని. నిరంతరం దానిపై దృష్టి పెట్టాను" అని తన క్రమశిక్షణ వెనుక ఉన్న కష్టాన్ని వివరించారు.

ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని, అయితే సర్జరీని మాత్రం వద్దనుకుంటున్నానని ఆయన తేల్చి చెప్పారు. నాగార్జున వ్యాఖ్యలతో ఆయన ఫిట్‌నెస్ వెనుక ఎంతటి క్రమశిక్షణ, పట్టుదల ఉన్నాయో అర్థమవుతోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఆయన ఆరోగ్య స్పృహ, నిబద్ధత అందరికీ ఆదర్శమని ప్రశంసిస్తున్నారు.



## ఫొటోతో సోషల్ మీడియాను షేక్ చేసిన నివేథా థామస్

టాలీవుడ్ లో తన అందం, ప్రతిభతో అందరి మనసు దోచిన నటి నివేథా థామస్ సోషల్ మీడియాలో తాజాగా మరోసారి హల్‌చల్ సృష్టించింది. తన ఫ్యాన్స్ కోసం సరికొత్త, స్టైలిష్ పోస్టులు చేయడం ఆమెకు అలవాటు. తాజాగా నివేథా శారీలో ఒక అందమైన ఫొటో షేర్ చేశారు. ఈ ఫొటోలో ఆమె చూపు, హావభావాలు, లుక్ చాలా డిఫరెంట్‌గా, క్లాసీగా ఉంది.

నివేథా నటించిన 'నాని జెంటిల్‌మన్', 'నిన్ను కోరి', 'వకీల్ సాబ్', '35' వంటి చిత్రాలు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసాయి. సహజమైన నటన, స్టైల్, అభినయం లతో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందింది. అయితే, సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండకపోయినా, ఫొటోను పెట్టిన వెంటనే అది వైరల్ అవుతుంది. తాజా ఫొటో కూడా ఇలానే సోషల్ మీడియా ఫ్యాన్స్ ను మంత్రముగ్ధులను చేసింది. ఈ ఫొటోలో నివేథా కంప్లీట్ ట్రెడిషనల్ లుక్‌లో ఉంది. సీరియస్ ఎక్స్‌ప్రెషన్స్ కాకుండా, సాఫ్ట్ స్మైల్‌తో తన అందాన్ని మరోసారి చూపించారు. ఫ్యాన్స్ ఫొటోపై పొగడ్తల వర్షం కురిపించారు. "నేచురల్ బ్యూటీ అంటే ఈదే", "అందానికి అసూయ పుట్టేలా ఉంది", "ఇప్పటివరకు ఇలాంటి అందం చూడలేదు" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

నివేథా సోషల్ మీడియాలో పెట్టే ప్రతి ఫొటో, వీడియో, పోస్టు ఆమె ఫ్యాన్స్‌కు సరికొత్త ట్రీట్ లా మారుతుంది. ఈ కొత్త ఫొటోలో ఆమె ట్రెడిషనల్, క్లాసీ స్టైల్స్‌లో ఎంత బ్యూటిఫుల్‌గా కనిపించగలదో మరోసారి చూపించారు. ఫ్యాన్స్, ఫాలోవర్స్ క్షణాల్లోనే లైక్స్, షేర్లతో దుమ్ములేపారు.

ఇంతకుముందు కూడా నివేథా అడపాదడపా తన ఫొటోస్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఈసారి కూడా అదే జరిగింది. స్మార్ట్, స్టైలిష్, ట్రెడిషనల్ లుక్‌లతో మిగతా హీరోయిన్లలో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందిన సంగతి ఈ ఫొటోతో మరోసారి స్పష్టమైంది.

అంతేకాక, ఒక్క ఫొటోతో సోషల్ మీడియాను షేక్ చేయడం ఆమె ప్రత్యేకతగా మారింది. ఇలా ఆమె చిన్నచిన్న పోస్టులు కూడా సోషల్ మీడియాలో పెద్ద హిట్‌గా మారడం విశేషం.

## 500 రొమ్ము క్యాన్సర్ చికిత్సలు చేపించిన సోనూ సూద్




సినిమాల్లో విలన్ పాత్రలతో మెప్పించినా నిజ జీవితంలో మాత్రం కోట్లాది మందికి ఆపద్బాంధవుడిగా నిలిచిన బాలీవుడ్ నటుడు సోనూసూద్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తన 'సూద్ చారిటీ ఫౌండేషన్' ద్వారా దేశవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది పేద మహిళలకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించి వారికి పునర్జన్మను ప్రసాదించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ఆ మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపడమే కాకుండా, దేశంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు.

ఈ విజయం తన బృందం, వైద్యుల సమిష్టి కృషి వల్లే సాధ్యమైందని తెలిపిన సోనూసూద్, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. కరోనా కష్టకాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో స్వస్థలాలకు చేర్చి 'రియల్ హీరో'గా గుర్తింపు పొందిన ఆయన, అప్పటి నుండి విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో నిరంతరం సేవలు అందిస్తూనే ఉన్నారు.

సేవా కార్యక్రమాలతో నిరంతరం వార్తల్లో ఉండే సోనూసూద్, 2025లో తన 52వ పుట్టినరోజును పురస్కరించుకుని 500 మంది వృద్ధుల కోసం అత్యాధునిక వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఆయన చేస్తున్న ఈ నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ ఫైనల్స్‌లో ప్రతిష్ఠాత్మకమైన 'హ్యూమానిటేరియన్ అవార్డు' లభించింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌తో జతకట్టి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఒక నటుడిగానే కాకుండా సమాజంలో మార్పు తెచ్చే ఒక గొప్ప మానవతావాదిగా ఆయన చేస్తున్న సేవలను యావత్ దేశం కొనియాడుతోంది.



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన 'ధురంధర్' మూవీ బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తోంది. అంతేకాకుండా కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమా సినీ ప్రముఖుల చేత ప్రశంసలు పొందుతోంది. ఇప్పటికే ఐకాన్ స్టార్ వంటి స్టార్స్ 'ధురంధర్'ని ఆకాశానికెత్తేశారు. తాజాగా, సూపర్ స్టార్‌తో నటించిన ఫుల్ పాపులారిటీ తెచ్చుకున్న ప్రీతీ జింటా ట్విట్టర్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ధురంధర్' చూసిన ఆమె భావోద్వేగానికి గురైంది. ''ఈ రోజు చాలా సరదాగా గడిచింది. చాలా కాలం తర్వాత నేను ఒక్కదాన్ని థియేటర్‌లో సినిమా చూశాను. మధ్యాహ్నం షో హౌస్‌ఫుల్ అయింది. వావ్, అదొక అద్భుతమైన అనుభవం. చాలా కాలంగా నేను చూసిన ఉత్తమ చిత్రాలలో ఇది ఒకటి. సహజంగా, వాస్తవికంగా ఉంది. హృదయాన్ని హత్తుకునే, ఉత్కంఠభరితమైన సంగీతం చాలా నచ్చింది. అన్నింటికన్నా ఎక్కువగా ఆదిత్య ధర్ దర్శకత్వం చాలా నచ్చింది. చాలా కష్టమైన పని.. అయినా కూడా ఎంతో హృదయంతో చేశారు. ఇది కేవలం ఒక సినిమా కాదు. మన దేశాన్ని రక్షించడానికి ప్రమాదంలో నిలబడిన ప్రతి అజ్ఞాత పురుషుడు, మహిళ, దేశభక్తుడికి ఇది ఒక ప్రేమలేఖలాంటిది. మూడున్నర గంటలు కనురెప్ప పాటులో గడిచిపోయాయి.

దీన్ని మళ్ళీ చూడటానికి సిద్ధంగా ఉన్నాను. ఆదిత్య ధర్ నాకు మాటలు రావడం లేదు. మాటలు వచ్చినప్పుడు నేను మీకు ఫోన్ చేసి, నాకెలా అనిపించిందో, ఈ కళాఖండాన్ని నేను ఎంతగా ప్రేమించానో చెబుతాను. అప్పటి వరకు నేను చెప్పేదొక్కటే, దీన్ని అస్సలు మిస్ అవ్వకండి మిత్రులారా థియేటర్స్‌కి వెళ్లి 'ధురంధర్' చూడండి .ఈ కళాఖండాన్ని సజీవంగా తీసుకువచ్చిన నటీనటులు, సాంకేతిక నిపుణుల బృందానికి పెద్ద అభినందనలు'' అని రాసుకొచ్చింది.

## చాలా కాలం తర్వాత ఒంటరిగా సినిమా చూశా.. : ప్రీతి జింటా

## 'వారణాసి సెట్స్‌కు వస్తా' రాజమౌళితో జేమ్స్ కామెరూన్




'పులలతో షూట్ చేసేటప్పుడు చెప్పు, వారణాసి సినిమా షూటింగ్‌కు వస్తా' అని వరల్డ్ ఫేమస్ హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్, దర్శకధీరుడు రాజమౌళిని కోరారు. కామెరూన్ రూపొందించిన విజువల్ వండర్ 'అవతార్ : ఫైర్ అండ్ యాష్'ను భారత్‌లో విడుదల చేయనున్న నేపథ్యంలో, జేమ్స్ కామెరూన్ ఈ వినూత్న ప్రచారానికి తెర తీశారు. దీంతో అటు అవతార్ మూడో భాగానికి, ఇటు మహేశ్‌బాబు 'వారణాసి' మూవీకి ఒకేసారి ఫుల్ పబ్లిసిటీ లభిస్తోంది.

అవతార్: ఫైర్ అండ్ యాష్ ఈ డిసెంబర్ 19న భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అవతార్ టీమ్ వినూత్న ప్రచారానికి తెర తీసింది. తెలుగు దర్శకుడు రాజమౌళితోపాటు, కొంత మంది సినీ ప్రముఖులకు అవతార్ సినిమాను చూపించింది. దీని తర్వాత రాజమౌళితో జేమ్స్ కామెరూన్ వర్చువల్ గా మాట్లాడారు. సినిమా మేకింగ్ గురించి, పాత్రల తీరు తెన్నులు, అందులో వాడిన టెక్నాలజీ గురించి చర్చించారు. ముఖ్యంగా జనరేటివ్ ఏఐ గురించి మాట్లాడారు. అయితే ఏఐ అనేది క్రియేటివిటీ దెబ్బతీస్తుందని, దానిని తాను ఎంకరేజ్ చేయనని జేమ్స్ కామెరూన్ చెప్పారు. ఇందు కు సంబంధించిన వీడియోను అవతార్ చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది.

విజువల్ వండర్

జేమ్స్ కామెరూన్‌తో రాజమౌళి మాట్లాడుతూ, "అందరికంటే ముందు అవతార్ మూడో పార్ట్ చూసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ చిత్రంలోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, పాత్రలను తీర్చిదిద్దిన విధానం అద్భుతం. ఇందుకు మీకు హాట్సాఫ్ చెబుతున్నాను. సినిమా చూస్తున్నంత సేపు చిన్న పిల్లాడిలా అయిపోయా. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు నన్ను వెంటాడాయి. హీరో జేక్ డైలామాలో పడిన సన్నివేశాలు అద్భుతం. మీరు తీసిన అవతార్ ఫ్రాంచైజీ వెండి తెరకు ఒక బెంచ్ మార్క్" అని అన్నారు.

ఫన్నీ రిక్వెస్ట్

ఈ సందర్భంగా జేమ్స్ కామెరూన్, రాజమౌళిని వారణాసి చిత్రం గురించి అడిగి తెలుసుకున్నారు. "పులులతో ఏదైనా చిత్రీకరించేటప్పుడు చెప్పు, నేను వారణాసి షూటింగ్‌కు వస్తా. కనీసం సెకెండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకొని కొన్ని సీన్స్ తీస్తా" అని సరదాగా రిక్వెస్ట్ చేశారు. దీనితో రాజమౌళి సంతోషం వ్యక్తం చేశారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మీరు వస్తే వారణాసి టీమ్ మాత్రమే కాదు, మొత్తం భారతీయ సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని అన్నారు. ఏడాదిగా వారణాసి షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలలపాటు షూటింగ్ కొనసాగుతుందని చెప్పారు.

యావత్ సినీ ప్రపంచాన్ని విపరీతంగా ఆకట్టుకున్న సినిమాగా 'అవతార్' నిలించింది. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే వచ్చిన రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు మూడో భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. అవతార్ ఫ్రాంచైజీలోని నాలుగో పార్ట్ 'అవతార్ 4'ను 2029లో, ఐదో పార్ట్ 'అవతార్ 5'ను 2031 డిసెంబరులో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే వెల్లడించింది.

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో 'వారణాసి' వస్తోంది. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ నటిస్తున్నారు. ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ వేడుకలో విడుదల చేసిన 'వారణాసి' టైటిల్ టీజర్, అందులోని విజువల్స్ చూసి ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోయారు. రూ.1300 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు ప్రచారం కల్పించేందుకు అవతార్ టీమ్‌తో రాజమౌళి ప్లాన్ చేసినట్లు ఇంతకు ముందే వార్తలు వచ్చాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com